Regd No. M 3813

వెల ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ భాద్రపద బ॥ ౭ (౧౯-౦౯-౧౯౪౦.) సోమవారము సంచిక ౭౦

★ ఇటలీ సేనలపై బ్రిటిషునౌకల దెబ్బలు ★

★ డాన్యూబు కాన్ఫరెన్సు తీర్మానము ★

యుద్ధములో దిగుటకై స్పెయిను సన్నాహము

స్పెయిను కదలుచున్నది

జర్మనీ, స్పెయినుల సంభాషణలు

ఈ సెప్టెంబరు ౧౭ వ తేదీనుండి ౨౦ వ తేదీ వరకువచ్చినవార్తలలో ఒకక్రొత్తవిశేషము స్పెయినుకదలికను సూచించినది. మెల్లమెల్లగా ఫ్రాంకో గారిక్రింద స్పెయినుకూడా యుద్ధములోనికి జారుచున్నట్లున్నది.

సెప్టెంబరు ౧౬ వ తేదీనాడు స్పెయిను విదేశాంగమంత్రి సూనర్ గారు ఒక పత్రికప్రతినిధితో "స్పెయినుయుద్ధము యుద్ధములో చేరకయున్నను, ఈయుద్ధము ఎట్లుముగిసినను యనే భావముమాత్రము దానికిలేదు. అనిచెప్పిరి. "యూరపులో క్రొత్తవ్యవస్థ ఏర్పడుచున్నది. అందులో స్పెయినుకర్తవ్యము గలదు. సరియైనసమయము వచ్చినపుడు స్పెయినులో నాయకులు దాని సులో యూరపుఖండములో ... ... స్థానమునకుగాను నిర్ణయించుకొనుచున్న సామ్రాజ్యమును తేలికగా సంపాదించజాలము. కౌఆక్షి మాట ఇతరదేశముల అనుకూల్యము అవసరము"

సూనర్ గారు సెప్టెంబరు ౧౬ వ తేదీనాడు జర్మనీప్రధానపట్టణమునకు వెళ్లియుండిరి. అక్కడ జర్మనీవిదేశాంగమంత్రి రిబ్బెన్ట్రాఫ్ గారునుకలిసి రెండుగంటలసేపు సంభాషించిరి

ఫ్రాంకో.

ఇదంతయు చూడగా ఫ్రాంకోగారిని యుద్ధములోనికి దించుటకు హిట్లరు, ముసోలినీ గారలు ఒత్తిడిచేయుచున్నట్లు కనపడుచున్నది. స్పెయిను ఫ్రాంకో గారిక్రింద యుద్ధములోదిగునా? ఒకప్పుడు తనదిగానుండి ఇప్పుడు బ్రిటిషువారి వశములోనున్న జిబ్రాల్టరు పట్టు స్థానమును సంపాదించుటకై పోరాడవచ్చును. స్పెయిను, ఫ్రాన్సులమధ్య సరిహద్దులో జర్మనుసేనలున్నవి.

ఇంకొకవైపు బ్రిటిషుప్రభుత్వమువారికిని స్పెయినుప్రభుత్వమువారికిని ఒకవ్యాపారపు ఒడంబడిక కుదిరినది. దీనివల్ల స్పెయినుకు ఎంతపెట్రోలు పోనీయవచ్చుననువిషయమై ఉభయదేశముల సంబంధము సంతృప్తికరమైన ఒడంబడిక కుదిరినదట,

చైనాజపానుల వ్యవహారము

చైనాకు ఇండోచైనాగుండా తనసేనలను పంపించుటకై జపానువారు ఇండోచైనాలో సౌకర్యములను కోరుచున్న సంగతి సూచించియున్నాము. ఇంకను అవిషయము పరిష్కారము కాలేదు. జపానుప్రభుత్వము యొక్క ఇండోచైనాలో తమప్రతినిధియగు నిషిహారా గారిద్వారా ఇండోచైనా గవర్నరుజనరలు గారితోను, వేరుగా ఫ్రాన్సులో ఫ్రెంచిప్రభుత్వమువారితోను ఈ కమ సంభాషణలు జరుపుచునేయున్నారు. ఇండోచైనాలో నౌకాశ్రయములను, విమానాశ్రయములనుకూడ జపానువారు కోరియుండిరి. ఇండోచైనాగవర్నరు జనరలుగారు అడ్మిరల్ డీకోగారు అంగీకరించుటకు ఒప్పుకొనలేదు. జపానువారు ఇండోచైనావారికి సెప్టెంబరు ౧౫ వ తేదీనాటికి అర్ధరాత్రివరకు మొత్తము యొక్క గడువునిచ్చిరి. ఈ అంత్యసందేశము నిచ్చినతర్వాత జపానువారు ఇండోచైనాలోని జపానీయులనందరిని తిరిగితమ స్వదేశమునకు మరలి రావలసినదిగ ఆజ్ఞాపించిరి. తదనుసారము కొందరు కొలది జపానీయులు బయలుదేరిరి. కాని ఇంతలో జపానువారు అంత్యసందేశమును ఉపసంహరించుకొనినట్లు వార్తవచ్చినది. జపానువారు తమకోరికలను మొదటఅడిగినవాటికంటె మార్చి అడిగినారు. అందుచేతనారెండు సంభాషణలు ఇరుపక్షముల ప్రతినిధులకు సాగుచున్నవి. సెప్టెంబరు ౧౫ వ తేదీ సాయంకాలము జపాను చక్రవర్తిగారి భవనమునందు చక్రవర్తిగారి సమక్షములో ప్రధానమంత్రి, యుద్ధమంత్రి, నౌకామంత్రి, విదేశాంగమంత్రి, ఆర్థికమంత్రి నౌకాశాఖకు చెందిన ప్రధానాధికారులును కలిసి చాలముఖ్యవిషయములను వేటినోగురించి ఆలోచించినారు.

చైనావారుమాత్రము ఏదిఎట్లుజరిగినను సిద్ధముగానుండుటకై ఇండోచైనా యొక్కయు యున్న సరిహద్దువద్ద సేనలను చేర్చుచున్నారు. ౨౦౦౦౦౦ సేనలు మొదటిస్థానములకు చేర్చియున్నవి. ఇండోచైనానుండి చైనాకుపోవుమార్గమందలి వంతెనలు చైనావారిచే పడగొట్టబడినవి. ఇంకొక చైనా [illegible] భాగము చైనాలోనున్నది. [illegible] సెప్టెంబరు ౧౭ వ తేదీ [illegible] జపానువిమానాలు [illegible] నాలుగుసార్లు దాడిజరిపినవి.

జపాను హాలెండు ప్రతినిధుల సంభాషణలు

ఈస్టు ఇండీసులో బటావియాలో సెప్టెంబరు ౧౨ వ తేదీ జపానుమంత్రివర్గముచే ప్రత్యేకముగ పంపబడిన ప్రతినిధికిని ఈస్టుఇండీసు ప్రతినిధులకు సంభాషణలు ప్రారంభమైనవి. ౧౪ గంటలసేపు జరిగినవి

హాయిలాండు వ్యవహారము

ఇంకొకవంక ఇండోచైనాపై థాయిలాండు వ్యవహారముకూడ పరిష్కారము కావలసియున్నది. ఫ్రాన్సునుండి థాయిలాండుకు చేరవలసిన పర

డాన్యూబు ప్రాంతములో జర్మను సేనలు

రుమేనియాకు జర్మనీ, ఇటలీల ఒత్తిడి

హంగరీప్రతినిధియగు అడ్మిరల్ హార్తీ గారు ట్రాన్సిల్వేనియా ప్రధానపట్టణము [illegible] సెప్టెంబరు ౧౫ వ తేదీన నాల్గవ రేగిం తో ప్రవేశించిరి.

ఇటుకు [illegible] కరించిన ట్రాన్సిల్వేనియా భాగములో [illegible] ప్రవేశించగానే హంగేరి సేనలు [illegible] జాతీయులను సాయుధులై రుమేనియా జాతీయులపైబడి దౌర్జన్యములు చేసినట్లును, ఒకగ్రామమును తగులబెట్టినట్లును రుమేనియావారు ఆరోపణలు చేయుచున్నారు ఇదివరకు [illegible] రుమేనియాపై ఆరోపణలు చేసినందుకు [illegible].

రుమేనియాలో బ్రిటిషువారిపై ద్వేషము హెచ్చు [illegible] ఇంగ్లీషు సాహిత్యమును, [illegible] ఆంగ్ల రుమేనియను ఇన్స్టిట్యూటు" అనువది బుఖారెస్టు నగరములోనున్నది. [illegible] బ్రిటిషువారందరును రుమేనియానుండి అక్టోబరులో వెళ్లిపోవలసినదని ఆజ్ఞయైనది.

ఇప్పుడు రుమేనియాలో ప్రత్తి, తోళ్లు, ఇనుము, రాగి, సీసము చాలకొరతపడినవి. అందుచేత ఈ ఆర్థికపరిస్థితి విషయమందు ప్రభుత్వమువారు ప్రత్యేకచర్యలనుగైకొనినారు.

రుమేనియావారి నోటీసుకు సమాధానమిచ్చినట్లు ఇదివరలో చూచియుంటిమి రష్యా రుమేనియాల మధ్య సరిహద్దున మోకప్రదేశములో రుమేనియావారి విమానములు ఎగురవలదనియు. రష్యాసేనలు రుమేనియాలోకి ప్రవేశించినచో రుమేనియా సరిహద్దు సేనలు ఆయుధములను రష్యాసేనలపై ప్రయోగించవలదని రుమేనియా ప్రభుత్వమువారు తమవిమానములకును, సేనలకును ఆజ్ఞలిచ్చినట్లు ఆసమాధానములో తెలియజేయబడినది,

డాన్యూబు కాన్ఫరెన్సు

ఇటలీల జర్మనీ డాన్యూబు కాన్ఫరెన్సు అను ఒకసమావేశమును జరపుచియుండెను అందు [illegible] ఒకరిపైఒకరను యుద్ధము చేయవలదు [illegible] బాంగుకోకులో ఇరుపక్షముల ప్రతినిధులు ఒకఒప్పందమును జేశా [illegible]. [illegible] ఫ్రెంచివారి ఇండోచైనాకు థాయిలాండు [illegible] థాయిలాండువారు [illegible] ఇండోచైనానుండి కోరినది.

జపాను [illegible]

సెప్టెంబరు ౧౭ వ తేదీనాడు టోకియో [illegible] ములో [illegible] జపానుపోలీసులు [illegible] కొన్ని బాంబులు ఒకకెనడావాసిపై [illegible] జరుగుచుండ చాల [illegible] ఇట్టియిప్పుడు విరోధము [illegible] జపానుప్రభుత్వముతోను కెనడా ప్రభుత్వమువారిని క్షమాపణ కోరినారు.

రాజ్యభ్రష్టుడైన రుమేనియారాజు "కెరోల్"

లో జర్మనీ, ఇటలీ, హంగేరీ, [illegible]యా, యుగోస్లేవియా, రుమేనియా [illegible] ప్రతినిధులకలసి ఆలోచించి ఇకమీదట డాన్యూబు ప్రాంతములో [illegible] సమానము గా [illegible] ఏర్పడ [illegible] అంతర్జాతీయ డాన్యూబు [illegible] రద్దుచేసి, దానికిబదులుగా [illegible] ప్రతినిధి [illegible] ఏర్పాటు చేసినారు. ఈ గుర డాన్యూబునదిపై జర్మను అధికారులు నాజీపద్ధతిలో [illegible] హెచ్చించవలెనని [illegible] న్నారు. గాలాటుకు డాన్యూబురేవులో ౧౫౦ జర్మనుఓడలున్నవి. నాలుగు రేవులలో జర్మనుసేనలున్నవి. "రష్యావారు న్యాయంగాకోరినచో [illegible] ఇచ్చివేసినాము. బ్రిటను మున్నగురాజ్యాలు వాటిఅవసరాలను చాలినంత ప్రదేశమంతయూ అనుభవములోనున్నది. అదేవిధంగా దక్షిణయూరోపు భాగమునుండి తమకు కావలసినవరకు అనుభవించుటకై ఆభాగము ఇటలీజర్మనీల అనుభవంలోకురావలెను [illegible] రుమేనియా ఇటలీ,

జర్మనీలవలనబడికి [illegible] గియుండవలెను గాని, రష్యాసకాదు-అని ఒకపత్రికలో రష్యాకు హెచ్చరించినారు. డాన్యూబువ్యవహారంలో రష్యావారు తమకుగూడ చేర్చుకొనవలెనుకోరినను జర్మనీవారు అదిఎంతమాత్రము వల్లకాదని తమాషగా ముగించినారు-

వెలువడినవి

కాంగ్రెసు-సంస్థానములు	౦-౬-౦
సంస్థానసమస్యలు	౦-౬-౦

(గ్రంథకర్త: డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు

ప్రకాశకులు:—

దేశోద్ధారక గ్రంథమాల

సికింద్రాబాదు.

సిరియా విషయమై ఫ్రెంచిప్రభుత్వానికిలేఖ

సిరియాలోను, లెబనాను లోను సాధారణ రాజ్యాంగ వ్యవస్థను పునరుద్ధరించవలెననియు, సిరియా ఇటలీకిలొంగకుండ రక్షించుటకు తోడ్పడవలెననియు ఇరాకు ప్రభుత్వమువారు ఫ్రాన్సులో పెటెయిన్ ప్రభుత్వమును కోరినారు- సిరియాలో ఇటలీవారిగూర్చి ద్వేషము వృద్ధియగుచున్నది-

బ్రిటనులో జర్మను సేనల దించుయత్నము విఫలమగుట

సెప్టెంబరు ౧౬వతేదినాటిరాత్రి జర్మనులు ఓడలలో సేనలను బ్రిటనులోదిగుటకు పంపించ సిద్ధపడగా పెద్దతుఫానువల్ల చేసినయత్నము సాగదయ్యెనని ఒకవార్తవచ్చినది- జర్మనుల విమానాలదాడులు బ్రిటిషువారి విమాన ప్రతిఘటనవలన ఏర్పాటుచే విఫలీకృతములయ్యెనని ఒక స్వీడిషు పత్రిక విలేఖరి చెప్పుచున్నాడు-

జర్మనీపై బ్రిటిషు విమానాల దాడులు

బ్రిటిషు విమానములు జర్మనీపైన, జర్మనీ ఆక్రమించియున్న దేశములపైను ప్రతిరోజూ రాత్రి బయలుదేరి విమానాశ్రయాలమీదను, రేవులలో నౌకాశ్రయాలమీదను, రైలుమార్గాలు, వంతెనలమీదను, పెట్రోలు ఖజానాలమీదను బాంబులను వేయుచునేయున్నవి శత్రువుల రేవులవద్ద మందుగనులను పేల్చినవి.

సెప్టెంబరు ౧౫వతేదీ రాత్రి బెర్లినుపైకి వెడలి పోయినవి. జర్మనీకి సామగ్రి కొనిపోవు రెండు ఓడలుముంచివేయబడినవి. ౧౬వ తేదీ రాత్రి ఇట్టివేరెండు జర్మనీ ఓడలు ముంచబడినవి. ౧౬వతేదిరాత్రి జర్మనీలో రైలు మార్గములపై బాంబులువేయుట ఎక్కువగానుండెను. ప్రతిరోజు సముద్రతీరప్రాంతంలో జర్మనుసేనలు బ్రిటనుపై యుద్ధానికి చేసినసన్నాహాలను ఛిన్నాభిన్నముచేయుటకు బాంబులువేయబడినవి ఈదాడులకై సెప్టెంబరు ౧౬వతేది రాత్రి పోయిన బ్రిటిషు విమానాలు ౭ తిరిగిస్వస్థానముచేరలేదు. ౧౬వ తేదీ రాత్రిదాడులలో విశేషమేమన, జర్మనీలో వ్యాపారముసాగుచుండు కాలువమార్గములపై బాంబులువేయబడినవి.

జర్మనీనుండివచ్చిన కొందరు అమెరికనులు బ్రిటిషుబాంబులచే జర్మనులకు చాలనష్టముకలిగినదనుచున్నారు

మేయర్ ఫండు

హైదరాబాదు ఆగష్టు ౧౮

హైద్రాబాదు యుద్ధసహాయక ఫండు (నిధి) నుండి [illegible] సహాయాలు పోలీసు అందను లోని మేయర్ ఫండుకు ఇయ్యబడినవి. ఈ మొత్తము లండనులో ఇటలీల బాంబులవల్ల నష్టపడిన జనులసహాయార్థము ఉపయోగింపబడును.

నిజాం రాష్ట్రములోని జాగీరులు

ప్రజలకు ప్రశ్నావళి

నిజాము రాష్ట్రములోని జాగీర్లు, సంస్థానములు, ఎస్టేట్లు, మాయగాలు మొదలైనవాటిని గురించిన ముఖ్యాంశములను సంపాదించి జాగీరు రైతుకార్యస్థానములో కూర్చియుంచవలయు ననిమా ఉద్దేశము. ఈయుద్దేశమును నెరవేర్చుటకై ఒక ప్రశ్నావళి సిద్ధపరుపబడినది దానిని ఈక్రింద ప్రకటించుచున్నాము.

పైనవివరించబడిన యిలాకాలరైతులు వారి క్షేమాభివృద్ధులనుకోరు యితర మహాశయులను ఈప్రశ్నావళికి సరియైన ప్రత్యుత్తరములను వ్రాసి మాకార్యస్థానమునకు పంపినచో కృతజ్ఞతావందనములర్పించెదము.

జాగీరు రైతుకార్యస్థానము, శ్రీసదనము, చమన్, ఫీల్ఖానా హైదరాబాదు-(దక్కన్) } కొండా వేంకట రంగారెడ్డి, కార్యదర్శి.

ప్రశ్నావళి

౧ జాగీర్దారుపేరు, తెలిసినపక్షమున వారి మూరిసు (పూర్వీకుని) పేరు మూరిసుయొక్క మూరిసు పేరు.

౨. జాగీరు ఇలాకాకు ఏదైన ప్రత్యేకమగు పేరున్నపక్షమున ఆట్టిపేరు.

౩ జాగీరు ఇలాకాయొక్క మొత్తము ఆదాయము యెంత?

౪ జాగీరు ఇలాకాలో మాలు హోదేదార్లు ఎవరెవరున్నారు?

౫. జమాబందీ ఖాల్సా యిలాకాలోవలెనే అవుతుందా? అట్లాఅయితే, ఫసలువారి తనకీ చేసే అధికారిఎవరు? జాంచు (పరిశీలన) చేసేఅధికారి ఎవరు? మురాఫా ఎవరివద్ద చేస్తారు? జమాబందీ ఖాల్సా యిలాకాలోవలె కానిపక్షమున, మాఫీ కమ్మీ యక్సాలాలు, సివాయ జమాబందిరకములు కట్టుపద్ధతిఏది? గ్రామఫ(దేహీ) దఫ్తరపుతఖ్తీలు ఖాల్సాలోవలెనే ఉండునా? వేరు విధముగా ఉండునా?

౬. మాలుకార్రవాయియు, మాలు మొకద్దమాలవిచారణయు ఖాల్సాయిలాకాలోవలెనే జరుగునా? ఆప్రకారము జరుగనిపక్షమున ఎట్లా జరుగును? ఏహోదేదారువద్ద ఎంతరుసుం ఆదాయం చెల్లించవలెను? ఇదినగదురూపమున ఇస్తారా? లేక టికెటుకొని దాఖలుచేస్తారా?

౭. ఆదాలతు అధికారములు ఉన్నవా? ఉన్నట్లయితే, ఫౌజ్దారీలో ఏదర్జావి ఉన్నవి? దీవానీలో ఎంతవరకున్నవి? అదాలతులు జాగీరుఇలాకా ఎన్నియున్నవి? ఎక్కడెక్కడ ఉన్నవి?

౮. పోలీసు అధికారములు ఉన్నవా? పోలీసు హోదాలు ఏవేవికలవు, అట్టి హోదేదారుల ముస్తఖరు (ప్రధానస్థలము)లువేవి?

౯ జాగీరుఇలాకా అంతటా బందోబస్తు అయి ధారాల సున్నాయిఅయినదా? కానట్లయితే ధారాలుయెట్లామొకర్రరు అయియున్నవి? బందోబస్తుఅయినదికాని అదిసర్కారువారి ద్వారా అయియుండనిపక్షమున, ఖుష్కి, తరీ, బాగాతు యొక్క మార్గమును (ఏస్కేలు) ధారాలు యుంతఉన్నవి?

౧౦. రైతులకు పట్టాలుయిచ్చినారా? లేక, కవులుపద్ధతి జారీఉన్నదా?

౧౧. కవులుపద్ధతిజారీఉన్నట్లయితే, నగదు ధారాలున్నవా? బటాయీ పద్ధతిఉన్నదా?

౧౨, చెట్లు, వాటిఫలములు వీటిహక్కు రైతులకు ఉన్నదా? లేదా?

౧౩ కొత్తబావులు తవ్వుకోవచ్చునా? కొత్తకుంటలు, చెరువులు వేయించుకొనేటందుకు పద్ధతి ఏది?

౧౪ మాల్గుజారి కిస్తులు ఎప్పుడెప్పుడు వసూలు చేస్తారు?

౧౫. పట్టాదారుల గింతు మంజూరుచేయుట వగైరా సందర్భములలో నజరానా తీసుకుంటారా?

౧౬ గ్రామముయొక్క మొత్తము రకబా (వైశాల్యము) ఎంత?

౧౭. ప్రతిగ్రామములోను గాయరాన్ రకబా ఎంతఉన్నది?

౧౮. ఖాల్సా ఇలాకాలో లేనట్టి, మొహతర్ఫా, మగ్గముపన్ను, సింగోటి మొదలైనపన్నులు ఏవైనావసూలు చేసుకుంటున్నారా? అట్టిపన్నులు ఏవేవి, ఏలెక్కచొప్పున ఎంతెంతతీసుకుంటున్నారు?

౧౯ సర్కారిఆలీ వారు జారీచేసిన హుకుములప్రకారము జేరిబావుల్లియాత్ జేరసారకం భూములపైనఏమయినా మాఫీయిచ్చినారా? ఇచ్చినట్లుఅయితే ఏయేసంవత్సరములో ఎంతి మాఫీయిచ్చినారు?

౨౦. కరువుకాలము అయినప్పుడు ఏ సంవత్సరములోనైనా, రైతులకు బకాయిందాగాని మాఫీగాని దొరికినదా? దొరికినట్లయితే ఏయే సంవత్సరములో, ఎంతెంత దొరికినది?

౨౧. సావుకీబహీలు ఉన్నవా? లేక రసీదులు యిస్తారా?

౨౨. పటేలు పట్వారీలకు యినాములు మొకర్రరుఉన్నదా? లేక యినాములు ఉన్నవా? యినాములు ఉన్నట్లయితే ఎంతయిస్తారు?

౨౩ ఆపాలకి తగినంతిమంది సేతుసింధీలు ఉన్నారా లేరా?

౨౪. వతన్దారుల తకర్రరుసమయములోగాని విరాసతులేక తబ్దీల్యతు (దత్తస్వీకారము) సమయములోగాని ఏమైనా నజరానా తీసుకుంటూఉంటారా?

౨౫. లోకల్ఫండు వసూలవుతూ ఉన్నదా? వసూలు చేస్తున్నపక్షమున అది ఏప్రకారము ఖర్చుఅవుతూఉన్నది?

౨౬ సెస్సు బందరాయీ తీసుకుంటూ ఉన్నారా? తీసుకుంటూఉన్నట్లయితే ఎంత? కొన్నిపశువులమీద మాఫీ యిస్తూఉన్నారా? లేదా?

౨౭ లోకల్ఫండు కమిటీలు ఉన్నవా? అవి యెటువంటివి? తాలూకాకమిటీ లేక జిల్లాకమిటీలు ఎన్నిఉన్నవి? ఎక్కడెక్కడఉన్నవి?

౨౮. విద్యచెప్పించు విషయములో ఏమిఏర్పాటులుఉన్నవి? ఏయేపాఠశాలలు. ఏన్నెన్నిపాఠశాలలు ఏయేఊళ్ళలోఉన్నవి? జాగీర్దారువల్ల ప్రజలవిద్యకొరకు సంవత్సరమునకు మొత్తముఎంత ద్రవ్యము ఖర్చుచేయుబడుతూ ఉన్నది? ఖాన్గీపాఠశాలలుకూడా ఉన్నవా? ఎన్నిఉన్నవి ఎక్కడెక్కడఉన్నవి?

౨౯. జనుల ఆరోగ్యమును కాపాడుటకై ఏమి యేర్పాటులుఉన్నవి? ఎన్నివైద్యశాలలు ఎక్కడెక్కడ ఉన్నవి? ఈవిషయములో జాగీర్దారువల్ల ప్రతిసంవత్సరము మొత్తము ఎంతఖర్చుచేయబడుచున్నది

౩౦ పశువులచికిత్సకొరకు ఏమిఏర్పాటులు ఉన్నవి?

౩౧ బాటలస్థితి ఎట్లాఉన్నది?

౩౨ ఊళ్ళలో యిండ్లుకట్టుకొనుటకు గాని మరమ్మతుచేసుకొనుటకుగాని అధికారులఅనుమతి అవసరమా? కాదా? అవసరమైనపక్షమున ఏహోదేదారుది కావలెను?

౩౩ రైతులు తమకున్న స్వంతం భూమిగా అమ్ముకోవచ్చునా? గ్రామ(రెవిన్యూ) లోపలిభూమి యింద్లుకట్టుకొనుటకు [illegible] ఇస్తారా? లేక, ఆభూమికి నజరానాగాని ఇతర ప్రతిఫలముగాని తీసుకుంటారా?

౩౪ జాగీరుదారుపేరగాని, వారిచుట్టపక్కాలపేరగాని అజాగీరుయిలాకాలో ఏదైనా భూమిగాని, సేరీగాని ఉన్నదా? ఉన్నట్లయితే ఎంతఉన్నది?

౩౫. జాగీరుదారుకుగాని వారి చుట్టపక్కాలకుగాని ఖుద్కాస్తు (స్వంతవ్యవసాయము) ఉన్నదా? ఉన్నట్లయితే ఎంతభూమి, ఏఊరిలో ఉన్నది?

౩౬. జాగీరుదారుకుగాని వారిచుట్టపక్కాలకుగాని జాగీరుయిలాకాలో ఏదైనా స్వంతవ్యాపారవ్యవహారములున్నవా? ఉన్నటయితే వాటివివరములుఏవి?

౩౭. జాగీరుయిలాకాలో లుక్సానుఖానా ఉన్నదా? ఉన్నట్లయితే, ఏఊరిలోఉన్నది?

౩౮. మశూచిక ప్రతీకారాలు తీయుటకు, ప్లేగు కలరకు టీకాలుతీయుటకు ఏర్పాటులుఉన్నవా? ఈఏర్పాటులు ఎవరివల్ల చేయబడినవి?

౩౯ బేగారిపని యెవరితో తీసుకుంటారు? కూలిఎంత యిస్తారు? జాగీరు [illegible] దారులకు [illegible] ఎట్లాచేస్తారు?

౪౦. ఈయిలాకా వైతులకు ఖాల్సావైతులకు లేనట్టి సౌకర్యములుగాని [illegible] ఉన్నవా? ఉంటే అవియేవి?

కట్టెలకై బీదలకష్టము

(మా విలేఖరి) [illegible] తా॥ ౬-౧౧

[illegible] తాలూకాలోని [illegible] [illegible] అనేకమంది [illegible] పోతూ [illegible] అటవీశాఖాధికారులు [illegible] వసూలుచేసుకుంటారు. [illegible] కట్టెలమోపులు [illegible] ఈవిషయమై ప్రభుత్వమువారు కరుణతో యోచించి నిర్ణయించవలెనని ప్రార్థన

గ్రామోద్యోగ సంస్కరణములు

త్వరలో నిద్రమేల్కొనవలసిన అవసరము

(ధవళా శ్రీనివాసరావుగారు)

ప్రస్తుతము మనరాష్ట్రపు గ్రామోద్యోగ వాతావరణమంతా మార్పుకాబోతున్నది. ఇంతవరకూ ప్రశాంతంగావున్న వాతావరణంలో కొన్ని మతిపాతకసంస్థలు విషవాయువునువెదజల్లించి కలుషితముజేయాల్నని తమ సర్వశక్తులతో ప్రయత్నముజేస్తోన్నవి. ఈ మతిపాతకసంస్థలు దేశ సౌభాగ్యముకొరకు జేసే ఘనకార్యాలలో ఇదొకటి. ఈసంస్థలనునడిపే మహాశయులకు పల్లెలలోనిపరిస్థితులు తెలియవు. గ్రామజీవనముతో వారికి పరిచయములేదు. పల్లెలను బాగుపరచాలంటే ఏలాంటిమార్పులవసరమో వారు బొత్తిగాఎరుగరు. ప్రస్తుతము పల్లెలలోని ప్రజాసామాన్యము తమఉద్ధరణకు ఏలాంటి మొరలుపెట్టేది వీరికివినబడవు. పల్లెలహృదయాలు వీరికి తెలియవు: నిజంగాజెప్పాలంటే వీరికి పల్లెలతో ఏలాంటిసంబంధమూలేదు. వీరు బస్తీలల్లోహాయిగా కాలముగడిపే మహాశయులు. అయినా ఊరుకోక పెద్దపెద్దసభలుజేసి. ఉద్రేకపూరితమయిన ఉపన్యాసాలిస్తూ మహత్తరమయిన తీర్మానాలుమాత్రం చేస్తుంటారు. ఆతీర్మానాలవల్లదేశములో ఏలాంటిదుష్ఫలితాలు కలిగితేది వీరు ఆలోచించరు. వీరిదృష్టి ప్రజాస్వామికమయితే గా, వీరుఆలోచించేది! "ప్రజలుగులాములు. మేమువారికి ప్రభువులము. వారు తమ హక్కులను అర్థించడానికే అనర్హులంటారు". ఒకొక్కప్పుడు అట్లాంటివారు పల్లెలబాగుకొరకుజేసే తీర్మానాలు దేశానికెంత లాభదాయకంగాఉంటాయో ఆలోచిస్తే తెలియకపోదు.

ప్రస్తుతము వీరిచూపులకు గురిఅయినవారు బీదపటేలు పట్వారీలు. పటేలుపట్వారీలురైతులపై అత్రపదార్జన్యాలు సాగిస్తున్నారట. వారు రైతును ఉద్ధరించేమార్గములో హిమాలయ పర్వతములె నిరోధకులుగానున్నారట. పటేలు పట్వారీల వారసత్వపుహక్కులను తీసివేస్తే ఏమీ అటంకములేకుండా గ్రామపునరుద్ధరణము కొనసాగుతుంధని వీరినమ్మకము. ఈ నమ్మకముతో పైవారు సుమారుగా రెండుసంవత్సరములనుండి తమప్రయత్నాలు సాగిస్తున్నారు. పటేలుపట్వారీలు వీరి అందోళనకరఉపన్యాసాలకు వ్రాతలకు భయపడవలసినఆవసరము లేకుండేదేకాని దురదృష్టమువల్ల ఇటీవలజరిగిన (మాఫీ) ఆర్థికకాన్ఫరెన్సులో ప్రభుత్వపక్షంవారుకూడా "పటేలు పట్వారీల వారసత్వపుహక్కులను తీసివేయుడాన్ని గురించి ఆలోచించవదును" అనిసెలవిచ్చినారట. దీనితోఊఱుకుతేమి మంగలవాడిమీద బడ్డట్టయింది. ప్రభుత్వంపక్షంనుంచి, పైతీర్మానము జరిగినతర్వాత పటేలు పట్వారీలుచేసిన కార్యమేమి? ఆ కేమనిప్పుడు ఆలోచించవలసినవిషయం పైతీర్మానము జరిగినతర్వాత మల్కాపురములో సప్తమాంధ్ర మహాసభవారు ఒకతీర్మానం ప్రవేశపెట్టారు. దానిలో "పటేలు పట్వారీల వారసత్వపు హక్కులుగ అడవులనుకొట్టి పూర్తిగ నసెలకొల్పినంటుకు ప్రపాదించబడ్డవి. ఇవి అనాదిగా వస్తూవున్నవి వీనిని తీసివేసినయెడల దేశములో కలవరము ఏర్పడగలదని ఈసభవారి అభిప్రాయము" అని అర్థము. పైతీర్మానము ఏకగ్రీవంగాఆమోదింపబడ్డది. హైద్రాబాదులో ఒక సంఘముగూడా స్థాపించబడ్డది. తర్వాత చెప్పుకోదగ్గప్రయత్నాలేమీ జరుగలే మనలో చాలా మందిసోదరులకు ఈవిషయమే తెలియదు. వారింకొన్నిదలోనేఉన్నారు. పల్లెటూళ్లలోఉండిమాములుగా కాలాన్ని వెట్టివేస్తున్నారు కాని తమ స్థానాలను ఊడబెరికేతుఫాను ఒకప్రక్కదీస్తూవున్నది మీరుగమనించడంలేదు వీరు మొదట్నించీ ప్రభుత్వముతో ఎంతోవిధేయులై ప్రవర్తిస్తూవచ్చారు. ప్రభుత్వమంటే ఎంతోభయము, భక్తి. తుదకు తహశీలు చప్రాసీలనుగూడా ఎంతోగౌరవంగాచూస్తారంటే వీరిని రాడంబరత తెలిసిపోతుంది. తమహక్కులసంరక్షణకు ప్రభుత్వముతో విన్నవించుకోవాలంటే భయము. గ్రామోద్యోగసోదరులకు నేనుచేసేమనవిఏందంటే, కాలము ముందుకునడుస్తూవింది. దానితోగూడా మనము ముందడుగువేయాలి ఇంకొన్నిదలోనే ఉంటే మనహక్కులకు ముప్పునాటిల్లుతోంది. మనహక్కులున్యాయమైనవి అనాదిగావస్తూవున్నవని రుజువుపరచుకోవాలె. మనలోఇంతకన్న ఎక్కువ ఆత్మశక్తిచేకూడాలి, మనహక్కుల సంరక్షణకు కొద్దికొద్దిప్రయత్నాలుచాలవు. ఇంకాసర్వశక్తులతో ప్రయత్నముజేయాలి, మనముకొద్దిఅవకాశములోనే రైతుఅభివృద్ధికి పాటుపడితే మనమింతకన్న ఎక్కువగా మనధర్మాలు నిర్వర్తించిన వాండ్లమూతాము అప్పుడేమనహక్కులకు ఇంతకన్న ఎక్కువ స్థిరత్వము ఏర్పడుతుంది,

—

పనులకై బీదలమెలు

— —

గామేశ్వరపల్లి, అబాన్ ౧౧

(ఒక విలేఖరి)

కామరెడ్డి తాలూకాలోని గామేశ్వర్ పల్లి బిక్కనూరు, తిప్పాపూరు, అంతి కన్న, మల్లారెడ్డికలాన్, మల్లుపల్లి, రస్వపురము, ర్యాగెట్లపల్లి, యింకను చుట్టుముట్టు గ్రామాలలో వర్షాలు లేక నేటికి నెలరోజులుకావచ్చె. చెరువుకుంటలలో నీళ్లులేవు వర్షాలులేక పైరులు నష్టమయ్యెను, మక్కలు, జొన్నలు, యెండలవలన గడ్డలు వెళ్లకమాడిపోయి నష్టముఅవుచున్నవి. చెరువుకుంటలలో నీళ్లులేక వరిపైరులు యెండిపోవుటవలన జదీదుబావులిలేక జేదుబావులవలనగూడా, మోటతో పొలములకునీళ్లు పారుదలచేస్తూన్నారు.

ప్రజలకు తిండికిలేకా మలమలమాడుతున్నారు. ప్రభుత్వమువారు ఈబీదలకు యేదైనా ఒక పనిచూపించినయెడల జీవనోపాయముకాగలదు పశువులకు గడ్డి నీళ్లు దొరకుటలేదు.

— —

హనుమంతుని పునఃప్రతిష్ఠకై విజ్ఞప్తి

— —

(ఒ. వి)

రఘునాథపల్లిస్టేషన్, అబాన్ ౧౨

ఇచ్చట దాదాపు ౧౦మాసములక్రిందట ఇచ్చటి దుర్మార్గులుకొందరు హనుమంతుని విగ్రహమును పెకలించి ఒక పాడునూతిలో వేసియుండిరి ఇంతవరకుఆ విగ్రహప్రతిష్ఠాపనగురించి ఏమియు సన్నాహములేదు. మొన్న రెండుమాసములక్రిందట నల్లగొండ అవ్వలుతాలుకదారు, జనగాము తహశీలుదారుగారును ఇచ్చటికేతెంచియుండిరి మాస్టేషన్ నివాసులముచ్చటికేగి, వారినివర్శించి మాగ్రామమందు విచారింప వారుమాయందనుగ్రహించి మందిరనిర్మాణముకొరకు అనుజ్ఞయిచ్చెదమని నిక్షానిద్దముచేయుట కాజ్ఞాపించిరికాని విగ్రహప్రతిష్ఠకగు వెచ్చముభరించుటకు మేమశక్తుల మగుటవలన మ. ఘ. వ. ప్రభుత్వమువారు ప్రతిష్ఠఖర్చులు అనుగ్రహించుయెడ, ఆ విగ్రహమును పునఃస్థాపింపుకొని మాపూజాదికములు యథావిధి జరుపుకొనగలము. ప్రభుత్వమతశాఖద్వారా ఇట్టిఖర్చులు దొరకుటకు పత్రికాముఖమున విన్నవించుచున్నాము

— —

హరిజనులకు ము కా. యువకమండలి అధ్యక్షుని సహాయవాగ్దానము

— —

హైదరాబాదు(దక్కన్)౨౬–౧౨–౪౯

ఆదివారం సాయంత్రం ౬ఘంటలకు సీతరాంపేట హరిజనసేవాసంఘం[అసఫునగరం] పక్షమున శ్రీయుత సేరిజగన్నాయకులు మన్నారుకాపు యువకమండలి క్రొత్తఅధ్యక్షునికి సన్మానముచేసిరి. పాఠశాలవారు యీసందర్భమున అధ్యక్షుని మున్నూరుకాపుమహాసభనుంచి హరిజనుల సహాయముకొరకు వేడిరి. అందులకు వారు దానికి ఒప్పుకొనిరి. మరియు మున్నూరుకాపు పక్షమువారుకూడ నెల్లూరుపెంటయ్య పి. వన్నయ్యగార్ల పాఠశాలలో శాలర, బాలికల పరీక్షించిరి. చాలాసంతోషించిరి.

— —

నిజాంరాష్ట్రగౌడ యువజనసంఘ

ప్రథమ వార్షికోత్సవము

నర్సాగౌడుగారి అధ్యక్షోపన్యాసము

సోదరులారా?

మన నిజాంరాష్ట్రమున తెలంగానాలోను మహారాష్ట్ర కర్నాటకములోను మన తెగవారిసంఖ్య ౪ లక్షలకుపైన ఉన్నది.

సాధారణముగ ఆయాప్రాంతములందు స్థిరనివాసులై యున్నందున, ఆయాప్రాంతపు స్థానికభాషలే వీరి మాతృభాషలై పోయినవి. కాని వీరికి పరస్పరసంబంధ బాంధవ్యములుండి ఏకమతస్థులుగనే యున్నారు. వీరు సాధారణముగ అబ్కారీ గుత్తాలవ్యవహారమును ప్రధానవృత్తిగ నేర్పరచుకొని, తమ సంపత్తిని పెంపొందచేసికొని, కీర్తిప్రతిష్ఠలుగాంచిరి. కాని మనలో విద్యావ్యాప్తి బొత్తిగలేదు. జనపరిగణన నివేదికలవల్ల మనలో ప్రతివేయింటికి ౨౧ చొప్పున వ్రాయను, చదువను నేర్చుకొన్నవారి సంఖ్యయని తేలుచున్నది. దీనివల్ల మన తెగ విద్యలో చాలా వెనుకపడియున్నదని మీకు తెలిసి రాగలదు.

ప్రభుత్వపు పరిపాలనావిధానమునుబట్టి మనరాష్ట్రము మూడు భాగములుగ విభజింపబడినది. తెలంగానా, మరట్వాడీ, కర్నాటకము, దీనినే భాషాప్రయుక్త రాష్ట్రవిభజనమని వాడుదురు. మళ్లీ యిందులో నివసించేజనులు ఎన్నో కులములకు, తెగలకు, మతములకు చెందినవారై యున్నారు. మనపూర్వపు సంఘనిర్మాణపద్ధతిని మన మహర్షులో చించిన వృత్తులకే ముఖ్యస్థానమున్నట్లుగ తెలుస్తున్నది. కాని ఆచార సాంప్రదాయములు, పూజాపునస్కారములు, జవితవిధానములలో భేదములులేవు. వివిధవృత్తులవారైనను వీరి ఆచారసాంప్రదాయములు, జీవితవిధానములో కేవిధమునసున్నవి. వీరందరిసంస్కృతినరకటే! సాధారణముగ దానిని మనము హిందూసంస్కృతియని వాడెదము. వృత్తులవిభజనతో కులస్వరూపము ఏర్పడి మన హిందూసంఘము శాఖోపశాఖలుగసిద్ధమైనది. దీనినిమనము మార్చుటకు ప్రయత్నించుట, సాధ్యాసాధ్యములను ఆలోచించుట, ఇదిసమయముకాదు. దానితో మనకు ప్రసక్తిలేదు. దీనిని విశాల ఆశయముగ సంస్థకో, సంఘమునకో వదలివేసి ప్రస్తుత మం ఆలోచనీయాంశములవరకే మనహద్దులను ఏర్పరచుకొందము. కాని మనప్రత్యేకసంఘస్థాపనతోకాని, లేక మన ఈమహాసభవల్లకాని, మనరాష్ట్రపు విశాల జాతీయాశయములకు భంగముకలుగకుండ చూచుట మనయందరి విధియని మనవిచేయుచున్నాను.

మనరాష్ట్రమున ఈపది పదిహేను సంవత్సరములలో ఎన్నియోమార్పులు కలిగినవి: యింకా ఎమేమిమార్పులు రానున్నవో అత్యధికమైనవడిగా మారుచున్న ఈరోజులలో మనరాష్ట్ర పరిస్థితులుమాత్రము మార్పుచెందక ఉండజాలవు. మనకిష్టము లేకపోయినను రానున్నమార్పు వచ్చితీరును. దానిని ఎవరును అరికట్టజాలరు. మనరాష్ట్రమున ఈ పదిపదిహేను సంవత్సరములలో వివిధ తెగలు, కులములు, తమతమ అభివృద్ధికై ప్రత్యేకసంఘముల నెలకొల్పుకొని, విశాల రాష్ట్రజీవితమునకు, జాతీయమైక్యతకు తగిన యోగ్యతార్హతలు సంపాదించుకొన్నారు. ఇంకా అలాంటి ఆశయములకై ఆయా ప్రత్యేకసంఘములు పనులుచేయుచున్నవి. వీటిలో ఎన్నుకొనదగినవి, రెడ్డిహాస్టలు, రెడ్డిజనసంఘము, ఖమ్మంలోని కమ్మాహాస్టలు, వర్తకసంఘములు.

ఇదేదృక్పథములో మన గౌడజనసంఘము స్థాపనలోనికివచ్చినది. దీని ఉద్దేశములు, ఆశయములు మనసంఘముయొక్క విద్యా నైతిక ఆర్థిక, సాంఘికాభివృద్ధియని మీకు తెలియును. ఈ ఆశయములు, ఉద్దేశములు సాధించుటకుతగిన కార్యక్రమము ఏర్పరచుకొనవలయును. మనలో విద్యావ్యాప్తి అధికమైనచో, ఇతరవిధమైనలోపములు తొలగించి మంచిమార్గములో మనసంఘముపడును. అందుచే మనము ప్రప్రథమమున సంఘములోనిబీదవిద్యార్థులకు విద్యాసౌకర్యములు కల్పించవలయును. దీనికి ప్రత్యేకముగా గౌడవిద్యార్థి వసతి గృహమును నెలకొల్పుట అత్యావసరమని తోస్తున్నది.

మానవునికి విద్యాభివృద్ధితోబాటు శారీరక పుష్టికూడ అత్యావసరము. ఈ కాలమున శారీరకాభివృద్ధికి ప్రాముఖ్యత యిచ్చుటలేదు. దినదినము శుష్కించిన దేహముతో దుర్బలులై పోవుచున్నారు. వ్యాయామశాలనుకూడ మన వసతిగృహములో అనుబంధముగా నెలకొల్పవలయును.

మన తెగవారి ఆర్థికపరిస్థితులు పూర్వమువలెగలేవు. చెడిపోయినవి. పూర్వము మన తెగవారు అబ్కారీగుత్తాల వ్యవహారములనే ప్రధానవృత్తిగ ఏర్పరచుకొనియుండిరి. మ్హదాను విధానముతోబాటు, మద్యపాననిషేధముపై ప్రజాహిత కార్యకర్తలదృష్టి మరలినది. వారిప్రచార ప్రబోధములవల్లను, ప్రభుత్వముచే స్థాపింపబడిన మితపాన కేంద్రసంఘమువారి ప్రబోధమువల్ల నేడు దేశీయులలో మద్యపానముపై నిరసనభావముకలిగి ఈ అబ్కారీ వ్యవహారములు ఎక్కువ లాభప్రదమైనవిగ లేకుండఅయిపోవుచున్నవి. కాలానుగుణ్యముగ మనము మారవలెను.మనము ఈపురాతనవృత్తులకు బదులు ఇతర వృత్తులలో చేరవలయును.

మన సంఘములో ఇంకా ఎన్నియో లోపములున్నవి. ఈ దురాచారములనన్నిటిని నిర్మూలించుటకు మనము ప్రయత్నించవలయును.

మహా ఘనతవహించిన శ్రీశ్రీశ్రీ నిజాంప్రభువరేణ్యుల ఛత్రఛాయక్రింద సౌఖ్యప్రదమైన జీవిత సౌకర్యములు మనకు భగవంతుడు చేకూర్చుగాకయని కోరుచు, రాకుమారులకును, రాకుమార్తెలకును ఆయురారోగ్యము ఐశ్వర్యాభివృద్ధి ప్రసాదించుగాకయని విరమించుచున్నాను.

సింధురాష్ట్రంలో ఐకమత్యసంఘాలు

కరాచి. సెప్టంబరు ౧౫

సింధురాష్ట్రమందలి హైదరాబాదులో ఐకమత్యసంఘమువారి యాజమాన్యమున జరిగినబ్రహ్మాండమైన బహిరంగసభలో ఆర్థికమంత్రి షేక్ అబ్దుల్ మజీదుగారు ఉపన్యసించుచు యిట్లు చెప్పిరి —

"ఒక మసీదువిషయమై వివాదముకల్గినప్పుడు ఆయుధములుధరించి హిందువులను సంహరించవలసినదని ఇస్లాంమతము బోధించదు. ఎందుకనగా, అట్లుచేయుటచే ఇస్లాంమతమునకు చెడ్డపేరు రాగలదు."

సింధురాష్ట్రములో ప్రస్తుతపరిస్థితిని పరిశీలించుటకును, ఐకమత్యసంఘములు ఏర్పాటుచేయుటకును మజీద్‌గారు హిందూమంత్రి రాయ్‌సాహెబ్ గోకుల్‌దాసు గారితోకలసి పర్యటన చేయుచున్నారు.

సింధులో దారిద్ర్యము, నిరుద్యోగము ఎక్కువగా వుండుటచేత బాధలుఎక్కువగానున్నట్లు మజీద్‌గారుచెప్పిరి.

సభానంతరము ౩గురు ప్రముఖులతోకూడిన సంఘమును స్థాపించిరి.

ఖాదీప్రచారసంఘమువిజ్ఞప్తి

హైదరాబాదు(దక్కన్) అగష్టు ౧౧

యథాప్రకారము ఈసంవత్సరము మహాత్మాగాంధిగారి జన్మదినోత్సవము ౨ అక్టోబరునాడు నిజాంరాష్ట్రమంతటను జరుపుటకు నిశ్చయింపబడినది.

ఈఉత్సవమును అత్యంత వైభవముతో జరిగించునిమిత్తము ఒక ఉపసంఘము నియమింపబడినది. శ్రీమతి హరిశ్చంద్ర హెడాసతిగారు సభాపేశకారకురాలుగా నియమింపబడినారు.

ప్రతియింటికి ఖద్దరుతీసుకొని వెళ్ళి ఖద్దరువిక్రయించుట రాట్నసప్తాహము, రాట్నముపై నూలువడకుపరీక్ష, బహిరంగసభలు మున్నగునవి కార్యక్రమములో చేర్చబడినవి.

నిజాంరాష్ట్రప్రజలెల్లరను తమ తమ గ్రామములయందు పట్టణములయందు మహాత్మాగాంధి జన్మదినోత్సవమును అత్యంతవైభవముతో జరుపుదురుగాక!

మరియు ఎల్లప్పుడును ఖద్దరుధరించుచుండవలెను ఖాదీ ప్రచారసంఘములో సభ్యులుగాచేరి ఖాదీఅభివృద్ధికి తోడ్పడకోరుచున్నాము.

రామకిషన్ ధూత్ కార్యదర్శి

బాబెఝురీ గోండులపై కాల్పులు

—బి. ఎల్లారెడ్డి గారు

శ్రీయుత బద్దం ఎల్లారెడ్డిగారి క్రిందినివేదికను గోండులపైజరిగిన కాల్పులగురించి ఆసిఫాబాదుకుపోయి ప్రకటనార్థము పంపించినారు

బాబెఝురీగ్రామం ఆసిఫాబాదు తాలూకాలోనిది. ఆగ్రామపురైతులకును అడవిశాఖ ఉద్యోగులకును తగాదావచ్చి దానిఫలితంగా సుమారు ౫౦౦ రైతులగు గోండ్లపైన కాల్పులు జరిగినవి. దానిలో సుమారు ౧౦౦ మందిపోలీసు తుపాకిదెబ్బలను సుమారు ౫౦ మందిఅరబ్బులను, తాలూక్దారు, పోలీసు మొహతెమీం, దుద్యంతాలూక్దారు మున్నగుఅధికారుల అధిపత్యంలో తుపాకులు పేల్చిరి. సర్కారువారి ప్రకారము ౧౦ మంది అక్కడికక్కడే మరణించినారు. గాయపడ్డ పదముగ్గురు ఆసిఫాబాద దవాఖానాకు కొనిపోబడగా వారిలో ౪ గురు ఇటీవల మరణించినారు రఘుంబాదా గ్రామములో మరి ఇద్దరు గాయపడినవారు చచ్చినారని ౧౧ అక్టోబరు పంచనామాచేయబడినది. ఇట్లు మొత్తం ౧౬ గురు చచ్చినారని సర్కారువారి లెక్క. ఇక ఇక్కడి ప్రజలు అంచనా ౧౦౦ మందికిపైగా అవోటలే చచ్చినారని.

నాకు ఇప్పటివరకు, ఆసిఫాబాదులో తెలిసినంతవరకు ఆగ్రామచరిత్ర, ఆగాథా భూములచరిత్ర, పోట్లాటవివరాలు, ఈ క్రిందఉదహరించుచున్నాను:

బాబెఝురీగ్రామములో ౧౩౨౫ ఫసలీకిపూర్వము గోండుకులానికిచెందిన రైతులు పోందు కొన్నై తీరనివాసముచేసికొని అచటిభూములను సేద్యముచేసుకుంటూవుండిరి. ఆరైతులపేర ౫౦ ఎకరాల పట్టా వుండెను. పట్టాభూములను కొలుచలేదు. హద్దులుచేయబడలేదు. ఇప్పటికి బందోబస్తుగాలేదు. అందుచే వాస్తవములో సేద్యము చేయబడుభూమి ఇప్పటికీ ౫౦ ఎకరాలకంటె ఎక్కువగానుండెను. ౧౩౨౭ వ ఫసలీలో విష (Influenza) జ్వరాలు వచ్చి రైతులలో కొందరుచచ్చిరి. మిగిలినవారు ఆగ్రామాన్ని భూములను వదిలిపెట్టిపోయిరి. తర్వాత ౧౩౩౦ ఫసలీలో ఘట్యారీ ప్రోద్బలముచే ఇప్పటిరైతులు ఆగ్రామానికివచ్చి, స్థిరనివాసమేర్పాటుచేసుకొని, ఆభూములను సేద్యముచేసికొంటున్నారు ౫౦ ఎకరాల పట్టాభూములనేగాక యిప్పటివరకు ఆరైతులు చెల్లిస్తూవస్తున్నారు, ౭ఏండ్లక్రింద తుంధమ్మట్టున్న పోరంబోకునుండికొంతభూమిని కలుపుకొని సేద్యముచేసుకుంటున్నారు. ఇదంతా సుమారు ౫౦౦ ఎకరాలుంటుంది, ౧౩౪౨ ఫసలీ నుండి ౫౦౦ ఎకరాల పోరంబోకు సేద్యం చేస్తున్నారు. షరాలలో ప్రతిఏడు ఈ భూమునుండి రైతులు బేదఖల్ చేయబడవలెనని వ్రాస్తున్నారు. ౧౩౪౭ ఫసలీలో కూడా ఇట్లేవ్రాసి ఇప్పటిదువ్వం తాలూక్దారవారిచేరెను. ౧౩౪౯ ఫసలీలో ఆదిలాబాదు స్పెషలు తాలూక్దారులో బందోబస్తు కొంతరైతులకు ఫసలీలో సుస్వాధీనపరచినది. ౫౦ ఎకరాల పట్టా పూర్వపురైతులపేరుల మీదనే స్థిరపడిఉండినది. తమభూములచుట్టును చెట్లునుకొట్టి పోరంబోకు భూములను కలుపుకొను సంఘటనలు సర్వసాధారణంగా ఆసిఫాబాదు జిల్లాలో జరుగుచుండును.

౧౩౪౭ ఫసలీ ఆబాదాకాలంలో పై బాబెఝురీ గ్రామపుభూములు అన్నియు పట్టాభూములతో సహా, మహసూలులో చేర్చబడినవని ప్రభుత్వం వారు ప్రకటించిరి. చట్టాన్నిబట్టి ఆరుమాసాల లోపల ఎవరికైన ఆక్షేపణలున్న తెలుపుకోవలయును. పైరైతులు అడవిజాతివారగుటచేతను, ప్రభుత్వమువారి ప్రకటనవిషయము తెలియకపోవుటచేతను ఆక్షేపణ తెలుపుకోలేదు. ప్రభుత్వోద్యోగులపై రైతులకు తెలియచెప్పవలసిన బాధ్యతయున్నను తెలియచెప్పబడలేదు. ఆరుమాసాల తర్వాత ప్రభుత్వప్రకటన స్థిరపరుపబడినది. ఇదికూడా రైతులకు తెలియదు, అందుచేత, రైతులు మామూలుగా ఎప్పటియట్లె సేద్యం చేసుకుంటూవస్తున్నారు. ౧౩౪౮ ఫసలీలో అడవిశాఖ అమీను మహసూలుభూముని సేద్యం చేస్తున్నారని న్యాయస్థానంలో చాలాన్ చేసిరి. (మొదటినుండి అడవిఉద్యోగులు ౧౩౪౭ ఫసలీవరకు ....ఊరకున్నారని ౧౩౪౮ ఫసలీలో అడవిఅమీను తృప్తిపడక ... ... చాలాన్ చేసెననియు ఇక్కడివారుకు, కేసుజరిగినాటం స్థలపరీక్షచేసిరి అప్పుడు నాలుగు అనాముదు ఆభూమికిబదులుగా వేరొకచోట భూమి చూపించెదమని అడవిఅమీను ఒక ఒప్పుదలపత్రాన్ని, పైగ్రామపురైతులు భూమి వదలిపెట్టెదమని మరొక ఒప్పుదలపత్రమున్ను వ్రాసి దాఖలుచేసిరి. దానిపై కేసుకొట్టివేయబడెను. ఈతీర్పు ౧౩౪౯ ఫ. అర్దిబెహస్తుమాసము లో జరిగింది

ఒప్పుదల ననుసరించి బదులు భూమిచూపి, వదలనియుండెను కాని అట్లుచూపించకనే రైతులను పొమ్మని నిర్బంధింపసాగిరి. సుమారు ౧౫ గురురైతులు ఆగ్రామంలోనుండిరి. ఈరైతులకు భీమాయనుగోండు పెద్ద. రైతులందరును గోండుజాతివారలే, వీరిలో ౧౨ గురిభూమిని భాగస్వామ్యంగా, అనుభవిస్తుండిరి. సుమారు ౬ ఏండ్లక్రిందట మరిఇద్దరురైతులువచ్చి వారిని కలుసుకొనగా భూములుతమపట్టాఅనిచెప్పిభీమాయను పెద్దమనిషి, కొంతపైకము అఇద్దరినుండి వసూలుచేసికొనుచుండెను. వీరందరిని గుడిసెలను తీసుకొని గ్రామమునుండి లేచిపొమ్మని అడవిఉద్యోగులు నిర్బంధింపసాగిరి, బదులుభూమి చూపించుమని రైతులనిరి. తీయనిఅప్పుడులో రైతులగుడిసెలను అడవిఉద్యోగులు నిప్పంటించి కాలబెట్టిరట, దానిలో రైతుల సర్వస్వము ధాన్యంసహా భస్మీపటలమైనది. ఇట్లుచేసినదొండకు రైతులు ఆగ్రామంవదలిపెట్టిపోరెదరని అడవిఉద్యోగుల తలంపుకాబోలు. వారెటుబోవుటకును యేమియు ఆధారములేదు. అప్పటికి రైతులు బదులుభూమి ఇవ్వవలెనికోరిరి, వర్షాకాలం ఆరంభంవరకును వారువేచియుండి మరల అచోటనే గుడిసెలునిర్మించుకొని సేద్యంఆరంభించిరి పైరు మొలకెత్తి పెరిగినతర్వాత జంగ్లాతు ఉద్యోగులు ఆగ్రామానికివెళ్లి రైతులపైరును పెరికివేసియు, పశువులనుతోలియు, ప్రక్కగ్రామము మురైతులతో దున్నించియు, చెరిచిరి దానిపై రైతులు ఓపికచెడి ఉద్యోగులతో పోట్లాటకు దిగిరి. దానిలో కొందరిఉద్యోగులకు గాయములు తగిలినవి వారి రిపోర్టుపై సర్కారీఉద్యోగు లమీద తిరుగబడినారని నేరముమోపబడి ఆరెస్టుకొరకు, సుమారు ౧౫ గురు పోలీసుజవానులు అమీనుతోసహా పంపబడిరి: రైతులొకగుంపుగా దనుండి వళపడుటను నిరాకరించిరి పోలీసువారు అకాశానికిచూపి తుపాకులు కాల్చిరి. రైతులు రాళ్లువిసరిరి. దానితో పోలీసువారుతమవల్లకాదని తిరిగిపోయిరి. అప్పుడు ఆగ్రామ రైతులు మాత్రమేయుండిరి. తర్వాత మొహతెమీం పోలీసు, దుయ్యంతాలూక్దారు న్యాయస్థానవాహంతహసీల్దారుగారలు ౫౦మంది పోలీసు జవానులతోపోయిరి. ఇట్లుచేయుటకూడదని శాంతిశాస్త్ర కారము వ్యవహారముచేసికొండని మీరుమాదగ్గరికి వచ్చినచో మీకష్టాలనువిచారించి నివారిస్తామని పోలీసు మొహతెమిం మున్నగువారుసచ్చచెప్పిన మీదట రైతులు అధికారులదగ్గరకువచ్చిరి పేష్కీపైన హాజరగుటకు జమానతుపైన విడుదలచేసి వదలిపెట్టి వెళ్ళిపోయిరి. తర్వాత కోర్టునుండి సమనులువచ్చినవి. సమనుల తామీలుచేయబడినవి సమనులు తీసికొనిపోయిన జవానును వారేమియు అనలేదు. పేష్కీపైన హాజరుకాలేదు. దానిపైవారంటు హుకుమునుబట్టుకొని గోండులవారి అత్తణము తెలియని కొత్తగావచ్చిన పోలీసుఅమీను ౫౦ కానిస్టేబిలుతో ఆగ్రామానికివెళ్లెను. వెళ్లుటతోడనే పొసగని వాక్యములతో పట్టుకొనుటకుబదులు బూతులుతిట్ట నారంభించెను. దానిపై రైతులు ఎదురుతిరిగి, అమీనుగుర్రాన్ని కొట్టిరి. అందుచేత అమీను జవానులతోసహా తిరిగి పోయెను. దానిపై అమీనుసర్కారువారిపైన తిరుగుబాటు చేసినారని ఎంతవరకైతే తుపాకికాల్పులు జరుగవో అంతవరకు రైతులు దారికిరారనియు రిపోర్టుఇచ్చెను.

ఆరిపోర్టుపైన తాలూక్దారు, దుయ్యంతాలూక్దారు, తహసీల్దారు, జంగ్లాతు మదద్గారు మున్నగువారలు సుమారు ౧౦౦మంది జవానులు ౫౦ మంది అరబ్బులను వెంటతీసుకొనిపోయి ఆగ్రామానికి కమైళ్ళదూరములోనున్న హాపుధన్ అనే గ్రామంలో డేరాలువేసుకొని ౪ అబాన్ నాడు ముకాంచేసిరి. బాబెఝురీగ్రామ రైతులను తమ వద్దకిరమ్మనిచెప్పిఅంపిరి. ఎవరురాలేదు. ౫ అబాన్ నాడు రైతులు బాబెఝురీగ్రామపు గుట్టమీద గ్రామదేవతకొలుపులు కొలుచకొని, అసాయంత్రం త్రాగుటని ఆచారముప్రకారము ఆదేవతదగ్గరనే అందరునిద్రించిరి. సుమారు ౫౦౦గోండులు సమూహమునుండిరి. రాత్రితో ౧౨ తర్వాత అధికారులు తమసిబ్బందితో గుట్టఎక్కి రాత్రి ౪గంటలకు నిద్రపోవుచున్న రైతులచుట్టు ముట్టడివేసిరి. అప్పుడప్పుడే రైతులు నిద్రమేలుకొనుచుండిరి. వారు పూర్తిగాతెలవకముండే, నలుదిక్కులనుండి ఒకేసారిగా పెటపెటమని కాల్చిరి. మూడువందులు అనగా సుమారు ౬౦౦ తుపాకిదెబ్బలు రైతులగుంపుమీద కాల్చబడినవి. పోలీసువారు పట్టుకపోయిన ౩౦౦౦ తోటాలలో ౧౬౦౦ మాత్రమే వాపసువచ్చినవని ఒక సమాచారము తెలియుచున్నది. అరబ్బువా కాల్పులువేరే. పారుచున్నవారిమీదగూడా కాలుకాల్చిరట. ఫైరింగు (Firing) తర్వాతగూడా చెట్లచాటున దాగు న గురిపెట్టికాల్చిరట. దానిపా దు గ్రామాలలో అరబ్బులు మూగా కోళ్ళు, గొర్రెలు, త కొనిరి. దోచుకొనిరని జ వచ్చినవారి సంఖ్య మారుమారుమంది చేసులుతీవ్రముగా చున్నది. అకే పోయి ఏక| దుష్టైల సహా పోలీ

దేశరక్షణ నియమాల క్రింద నిర్బంధాలు

సెప్టెంబరు ౧౯

వెంగాలు రాష్ట్రమందలి దక్కా జిల్లాలోను హారు ఆరుమంది పూర్వముడీటెనూలుగ నుంచబడినవారలు. తమతమ గ్రామములయందలియుండ్లలోనే యుండవలెనని నోటీసులు వారలకు జారీచేయబడినవి. ఇదేవిధముగ జబల్పూరులో ౧౭ మందికి సూర్యాస్తమయమునకును సూర్యోదయమునకు మధ్యకాలములో తమయిండ్లువదలి రాకూడదనియు, వచ్చినచో ఆయిదేండ్ల కఠిన కారాగారవాస శిక్షవిధించబడునుయు హెచ్చరించుచునోటీసులు జారీచేయబడినవి. పూర్వము లాహోరు కుట్రఅభియోగమునందు ఖైదీగానుండిన యాస్పాలుగారి ఇల్లోయింటిని పోలీసుఅధికారులు సోదాచేసి. నిషిద్ధమైన గ్రామలుగల పత్రములను కొన్నిటినివశపరచుకొనిరి. ఒకనెలరోజుల ఖైదుశిక్షనుభవించి యిటీవలనే విడుదలగ్గైన వెంగాలు లేబర్ పార్టీ (కూలీలసంఘము) సభ్యుడగు ప్రతాపసింగ్ గారు ఒకసంవత్సరమువరకు ఏబహిరంగసభలోగాని, ఊరేగింపులోగాని సంఘములోగాని ఉపన్యసింపరాదని హెచ్చరించునోటీసును కలకత్తా నగరరక్షక శాఖాధికారిగారు అందజేసినారు. కిద్దర్పూరు డాక్ మజ్దూర్ యూనియను సభ్యుడగు అబ్దుల్-హీంగారికికూడ ఇట్టి నోటీసే అందజేయబడెను.

గోరఖ్పూరు జిల్లాకాంగ్రెసు సంఘముయొక్క తాత్కాలిక ప్రధానకార్యదర్శియగు రా బలమున్నదనియు దానితో అధికారులనుతవ తేరప్పించి, తిమకున్న బంజరాయిపన్ను, సంబంధమైనకష్టాలు, ఉద్యోగులు తమ న్యాయంగావసూలుచేస్తున్న ఘుర్ చట్టే మున్నగుఅక్రమపన్నులు మాపుచేసి మ్మించి రైతులనుగుంపుచేసినాడ వద్దికి రానివ్వక తిరుగుబాటుచే యకాల్పులనాడు తాలూక్దా తో రాత్రిపూట చుట్టుము దయము పదిగంటలవర దెననియు, భీమునను తిట్టుచుండెననీ గులపైకి తుపాక దెబ్బ తాలూ యు, దా లూక్దారు ర హు

ప్రసాదుగారు ఇటీవలనే ఆక్షేపణీయమైన ఉపన్యాసము గావించినందుకై అరెస్టుచేయబడిరిగదా! వారినిగోరఖ్పూరు జిల్లాజెయిలునుండి సెప్టెంబరు ౧౫వతేదిరాత్రి విడుదలచేసి కేరాదూను పోర్ట్యుడ్జాకు ప్రధానకార్యదర్శి సోమేంద్రమోహనముఖర్జీగారికి ఆక్షేపణీయమైనవార్తలుగల రెండువిన్న కాగితముల కరపత్రము దగ్గరనుంచుకొనుటయేగాక కరపత్రముయొక్కచో ప్రతులను పంపించినందుకై ఒక సంవత్సరము కఠినశిక్షవిధించ మదరాసు రాష్ట్రంలో వెంకటస్వామి గ్రౌండవాలంటీరు యుద్ధవ్యతిరేక యుద్ధకరపత్రములనుపంచెనను నేరమున కఠినశిక్ష విధించబడినది. పట్టణకాంగ్రెసుసంఘముయొక్క అక్కడి కూలీల సంఘమునకు వి- శంకరనారాయణపిళ్లై తేది సాయంకాలము ఆ రు ౫ గంటలలో ౭ నే ఉండవలెనవని పదనియుగలదు. వరకు అతడు ఆ కాసిలో అత వున్నగువిషయ కు తెలి

52వ అఖిలభారత కాంగ్రెసుమహాసభ

త్రిపురి సమావేశం

అధ్యక్షుడు: బాబు సుభాష్ చంద్రబోసు

మరపురాని దృశ్యాలు, జాతీయసంఘ సందేశాలు, మరియూ మా

మరియు:-

సుందర

ఒక

గజ్ఞవి

2

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర భాద్రపద బ॥ ౭

సోమవారము

వరంగల్లు గణపతి ఊరేగింపు

ఏడాది రెండేండ్లనుండి ఓరంగల్ గణపతి ఊరేగింపులో గడబిడలు బయలుదేరియుండెను. గత సంవత్సరం గణపతి విగ్రహాన్ని నడి త్రోవలోనే హిందువులు వదలి పోయియుండిరి.

ఈ సంవత్సరం హిందూ ముసల్మానులు సమాధాన పడినారను వార్తలు ఉభయ పక్షీయులతో ప్రకటింపబడినవి చూచి మేము చాలా ఆనందించితిమి. ఇంతలో మాకు ముగ్గురు విలేఖకులు ఈ విషయములో తమ తీవ్రమగు అసమ్మతిని తెలుపుతూ విపులంగా వార్తలు పంపినారు. తీవ్రతనుబట్టి మేము వాటిని ప్రకటించజాలని వారమై యున్నాము. వీటి సారాంశ మేమంటే ఇప్పుడు సమాధానపడ్డ విషయం నిజంగా సమాధానం కాదనిన్ని, ప్రత్రోవలో హిందువులకు ఊరేగింపు చేయుటకు అనాది సిద్ధముగా అధికారం పర్పడినదో ఏ త్రోవ విషయమై మం. ఘ. వ. నిజాం ప్రభువుగారు ఫర్మానము అనుగ్రహించి తమ ప్రజానురంజకతను వెల్లడించియుండిరో ఆత్రోవను వదలుకొని యింకా వేరే సందుగొందులలోపడి ఊరేగింపు తీయుటకు సమ్మతించుట శ్రీ ప్రభువులుంగారి ఫర్మానుకు తిరస్కారమై యున్నదనియు, సమాధానపడిన హిందూ వ్యక్తులు ఎవ్వరికిన్ని ప్రాతినిధ్యము వహించినవారు కారనిన్ని ఇంకా యిట్టి అసమ్మతి కారణాలను తెలిపి వ్రాసినారు. ఇదిమాకు చాలా విచారం కలిగించినది. యథార్థమేమో వరంగల్ హిందూ ముసల్మాను ప్రముఖులు ప్రకటించి నిజమైన హృదయపూర్వకమైన సమాధానానికి వచ్చి ద్వేషాంకురం ఏమిన్ని లేకుండా సోదరభావంతో పూర్వములోవలె మెలగుటకు మార్గమే కానరాదా? ఈ చిన్న విషయాలలోనే యింతటి భల్లూకంపట్టును ఉభయులేల వహించియున్నారో? ఉభయ వర్గాలలోని యువకులైనను ఒక మిశ్రసమావేశము చేసి పెద్దలనుకూడా పిలిచి శాంతి పద్ధతులతో పరస్పర ప్రేమతో ఓరంగల్లులో ఏర్పడిన ద్వేషములను సమూలముగా నిర్మూలించి ఆనందముతో కాలము గడుపుదురుగాక!

మా విలేఖకులు పంపిన వార్తలను ప్రకటించుట వలన లాభమునకు మారుగా నష్టమే కలుగును. ఉభయవర్గాలలో శాంతి, స్నేహము, సమరసత్వము చేకూరుటకు మాకంపబడిన వ్రాతలు సరోక్షకములుగా నుండగలవు. ద్వేషాంకురాలు ఉభయవర్గాలకును నష్టకారిగానుండును రాష్ట్రమునకును అపఖ్యాతి కారకము లై యుండును. అందుచేత ఉభయవర్గాలలోని నాయకులును యువకులును, శాంతిసభ నొకటి సమావేశంచి చాలా నిగ్రహముతో ఆలోచించి సమాధానపద్ధతిని శాశ్వతముగ నెలకొల్పుటను స్థాపించుకొందురని కోరుచున్నాము.

ఇట్టి సన్ని వేశాలలో సమాధానాలేర్పడినప్పుడు ఉభయవర్గాలలోను అతివాదులుండకమానరు. అందరినీ తృప్తి పరచుట యెట్టిశక్తిమంతులతోను కానట్టిపని. ఓరంగల్లో జరిగిన సమాధాన విషయములో అతివాదులు ఎక్కువగా లేరని తలతుము. అయుండిన కొద్దిమందియైనను సమాజహితార్థమై శాంతిపడుదురని ఆశించుచున్నాము. ఒకవేళ ఒకపక్షంవారికి కోరినంతన్యాయం కలుగకున్నను భావ్యభివృద్ధికొరకైనను తృప్తిపడియుండుట చాల అవసరమని తెలుపుకొనుచున్నాము.

గోండులు

వీరు అడవిమనుష్యులని అందరికిని తెలుసును. వీరు వట్టిమూర్ఖులు. జంతువులతో సమానం ఇట్టివారు అధికారులపై తిరుగబడినందులకు గొప్ప నష్టాన్ని పొందినారు. మనకింతవరకు ఒకపక్షం ముచ్చటనే తెలిసినది. ఆ అడవిమనుష్యుల పక్షం ముచ్చట తెలియకపోయెను. ఎవ్వడో ఒక్కడు తెలపొగడు పనిచేసిన వానికై యితరులు ప్రాణాలర్పించినారు. పోలీసువారి కాల్పులలో ౧౦ మంది వెంటనే చచ్చినారు. గోండులవలన ఎవ్వరికిన్ని శరీరహాని కలుగలేదని ప్రభుత్వప్రకటన వలన స్పష్టం. పోలీసువారు గోండులపై కాల్చినప్పుడు గోండులు కాల్పులకు పెట్టికాల్చియుండినారా? అట్లు కాల్చిన ౧౦మంది తక్షణమే చచ్చిరా? మరి తుపాకీగుండ్లు వీపులపై యెవ్వరికైనా తగిలెనా? నడుముపై భాగాన యెందరికి గుండ్లు తగిలెను. కాళ్ళకెందరికి గుండ్లుతగిలెను. అను విషయాలిట్టి కాల్పులలో చాలాముఖ్యంగా తెలుసుకోదగినవి. గోండులకేమే మియుబ్బందులుండెనో యింతటి మార్గం పట్టుటకు? అది విచారణయోగ్యంగా ఉన్నది. మాకు ప్రత్యేకవిలేఖకుడు వ్రాసిపంపిన వార్తను వేరుచో ప్రకటించినాము. అందులోని విషయాలే సత్యమైనట్లైతే ఇదొక అపూర్వముగ్గుట్టమగు... ఇంతవరకు మన రాష్ట్రంలో జరిగిన... కాలలో ప్రథానస్థానం వహించు... గానున్నదని తోచుచున్నది. ౬౦ గుడ్లను నిద్రపోయినవారిపై కాల్పులు... పారిపోయే వారిపైనను గుండ్లు... ల్చుట, అడవిలో పారిపోతూ దెబ్బ... చచ్చినవారి శవాలను పోనివ్వరు... డీద చేయించుట, ఇవన్నియు సత్య... అత్యాచారమే జరిగిందన తెను... లైనను ఇంతవరకు ప్రభుత్వమువారిచ్చిన సకటన ఉద్యోగులను విచారించి యిచ్చినదిగా కనబడుచున్నది. రెండవ పక్షం సంగతులు తెలియక పోయెను. తమునామె... కాలితో కలిగినప్పటికియు ఒకకమిటీ ఏర్పాటుచేసి విచారింపచేసి ప్రభుత్వమువారు నిజానిజముల తేల్చుకొందురని కోరుచున్నాము.

దోమకొండ రాజాగారి అకాలమరణము

దోమకొండ సంస్థానాధీశ్వరులైన శ్రీమంతు రాజా రాజేశ్వరరావు బహద్దరుగారు ౧౫-౨౦ దినాలనుండి జబ్బుతోనుండిరి. కాని యింత అకస్మాత్తుగా యిట్టి ఘోరము జరుగునని యెవ్వరున్నూ అనుకొనలేదు. వారు మొన్న శనివారమురాత్రి గుండె ఆగిపోయి తటాలున పరమపదించిరి. వారిశవాన్ని సంస్థానానికి నిన్న ఆదివారం ఉదయం మోటారులో తీసుకొనివెళ్లిరి. శ్రీవారు చాలఉత్తములు నిరాడంబరజీవులు గొప్ప సంస్థానాధిపతులైనను ఆడంబర మెట్టిదో ఎరుగనివారు. నిగర్వచూడామణులు. వారు ఉద్దాభాషప్రై అపారప్రేమకలవారు. ఎల్లప్పటికి ఏదో యొక గ్రంథమును వ్రాయుచునే ఉండేవారు. అనేక గ్రంథాలను రచించి ముద్రించి ఉచితంగా పంచిపెట్టినారు. వారు రాజామల్లారెడ్డి కవీంద్రుని వంశమువారు. రాజామల్లారెడ్డిగారు కుతుబుషా కాలంవారు. మహాకవులు. వారిరచనలను వారి ఆస్థాన కవియగు పట్టమెట్ట రచనలు(శ్రీ రాజా రాజేశ్వరరావు బహద్దరుగారు ముద్రించి ఉచితంగా పండితకవులకును గ్రంథాలయాలకును ఇచ్చిరి. శ్రీవారనేక దానాలు చేసినారు. ముఖ్యంగా రెడ్డి సంఘానికి మహోపకారం చేసినారు. రెడ్డికులనిర్ణయచంద్రికను వ్రాయించి ముద్రించిరి. ఇట్టి సత్కార్యాలెన్నో చేసిరి. శ్రీవారి అకాలమృతికి మేము అత్యంతముగా విచారపడుచున్నాము. శ్రీవారిఆత్మ సదా శాంతినిపొంది ఉత్తమగతి నొందుగాత.

దేశరక్షణ నియమాలక్రింద చర్యలు

(౩వ పేజీ తరువాయి)

యతప్పు వక్కినవారందరికినిఆదివరలో తమయింట్లను దాటరాకూడదనుశిక్ష విధించబడియుండెను. ఢక్కా జిల్లా ఫార్వర్డుబ్లాకు కార్యదర్శియగు మృత్యుంజయ రాయ్‌గారికి ఫార్వర్డుబ్లాకులో కొందరు ప్రసిద్ధులతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపకూడదని ఆజ్ఞ చేయసగబడినది. తనయిల్లు వదలరాదనుశిక్ష వారికిదివరలోనే విధించబడియుండెను. బెంగాలు అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యులగు జీవనచంద్రమజుందారు. ప్రతుల్ చంద్రగంగూలీగార్లను, ఫార్వర్డుబ్లాకులను ఇంగ్లీషుబారస్ట్రయొక్క మేనేజరుఅగు శ్రీపతి నందీగారును కలకత్తాలో అరెస్టు చేయబడినారు కలకత్తాలోను, హౌరాలోను ఒకచేతారి యుద్ధప్రచారం చేసి. సుమారు ౧౨మంది కాంగ్రెసువాదులను అరెస్టుచేసినారు. పోయినవారంలో హాల్వెల్ సత్యాగ్రహ సందర్భములో అరెస్టుచేయబడియుండిన పోలీసులను ఒక కార్మికనాయకుడును, అంతుపడియగబడిన బెంగాలురాష్ట్రీయకాంగ్రెసుసంఘముయొక్క సహాయకార్యదర్శులలో నొకరగు నరేంద్రబాసుగారును అరెస్టుచేయబడినారు. బెంగాలురాష్ట్రములో పోలీసువారు కలకత్తాకారాలలో సెర్చిలను, అరపరగణాలజిల్లాలలో సోదాలలో మూడుచోట్లను సోదా చేసి ...మందినిప్రశ్నించినారు వారిలోపల గముఖ్యంది పూర్వము డిటెన్యూలు కొందరు అంద్రపెట్టబడిన బెంగాలురాష్ట్రీయ కాంగ్రెసుసంఘములలోను, బెంగాలురాష్ట్రపు ఫార్వర్డుబ్లాకులోను, సభ్యులు. బెంగాలురాష్ట్రీయ ఫార్వర్డుబ్లాకుయొక్క తాత్కాలిక అధ్యక్షుడును పౌరిషుడు జ్యోతిషచంద్రఘోషు గారు అదినెలలో కాలము రాజకీయచర్యలలో పాల్గొనరాదను ఆజ్ఞ వారికి అందజేయబడినది. ఘోష్‌గారు ఇటీవలనే హాల్వెల్ సత్యాగ్రహ సందర్భములో అరెస్టుచేయబడి విడుదల చెందియుండిరి. సైనికాలలో చేరుటకు వాలంటీరులు కవాతుచేయుచుండగా అరెస్టుచేయుండిరి "సోషలిస్టు లిటరేచర్ పబ్లిషింగ్ కంపెనీ" అను సామ్యవాద పుస్తక ప్రచురణసంస్థ సువారిచే ప్రకటింపబడిన "ది కమ్యూనిస్టు మ్యానిఫెస్టో" అను పుస్తకమును సంయుక్తరాష్ట్రపు గవర్నరుగారు నిషేధించినారు. శ్యామనందన్‌సింగ్ అను కాంగ్రెసు సోషలిస్టును పాట్నా జిల్లాలో నౌబత్పూరువద్ద అరెస్టుచేసినారు అతడు ఇటీవల కొన్ని అక్షేపణీయములగు ఉపన్యాసము లిచ్చియుండెనట.

సెప్టెంబరు ౧౬

బెంగాలు రాష్ట్రంలోని అనేకములైన జిల్లాలలో యింట్లను సోదాలుచేసి ఫార్వర్డుబ్లాకుసభ్యులను చాలమందిని అరెస్టుచేసినారు, మహిరను ఖర్జీ, నారిగోపాలు భట్టాచార్యగారలు సెప్టెంబరు౧౫తేదీ బర్ధాంపూరులో అరెస్టుచేయబడినారు. వ్రజేంద్రరాయ్, అమియూపన్యాల్, వ్రజేంద్రచక్రవర్తి, రమేశచంద్రవిశ్వాసు, గిరీంద్రనాథబోసు, నరేశచంద్రపాల్ ధక్షిణరంజన మిశ్రము ...దారుగారలు మిమ్మెన్సింగులో ౧౫వ తేదీ అరెస్టుచేయబడిరి. పంజాబు కాంగ్రెసు కార్యసంఘసభ్యుడగు సర్దార్ గోపాలసింగ్ గారు అక్షేపణీయమైన ఉపన్యాసముచేసిన నేరమునకై అరెస్టుచేయబడియుండిరి వారిపై అభియోగము ...సహోరు మేజిస్ట్రేటువద్ద సెప్టెంబరు౧౮వ తేదీ ప్రారంభమయ్యెను. పోలీసుపక్షమున సాక్ష్యమిచ్చినవలుగురుకు సింగుగారు యుద్ధములో బ్రిటిషువారికి సహాయముచేయరాదని ఉపన్యాసముచేసినట్లుచెప్పిరి, పంజాబు రాష్ట్రములో కాంగ్రెసుసింగ్ అనుకమ్యూనిస్టు యుద్ధప్రతికూల ప్రచారముచేయుచున్నాడను ఆక్షేపణతో ౧౫వ తేదీ అరెస్టుచేయబడెను. నాగల్‌కిశోర్ ఖన్నా అనుసోషలిస్టు పాటియాలాలో ౧౫వతేది అరెస్టుచేయబడెను బీహారు రాష్ట్రంలో గోరఖ్‌పూరు జిల్లాలో సివానుండల కాంగ్రెసు సంఘముయొక్క అధ్యక్షుడగు రాంప్రసాద్ భగోటియాగారు అరెస్టుచేయబడినారు.

సెప్టెంబరు ౧౭

సంయుక్తరాష్ట్రంలో కాంగ్రెసు సామ్యవాదకమువారు మేజిస్ట్రేటుగారి ఆజ్ఞకు వ్యతిరేకముగా ప్రాంతయాలో కవాతుచేసినందువల్ల కొందరు వలంటీరులు అరెస్టుచేయబడిరి కవాతునుకూడా మల్లమించినందుకై ఇంతవరకు ౧౧౫ మంది కాన్పూరులో అరెస్టుచేయబడినారు.

వాయవ్య సరిహద్దురాష్ట్రములో బన్నూలో ౧౫వతేదీ సెక్షన్లు తావుండేననుమయందగా ఎన్నో మేజిస్ట్రేటువారలను కల్లపొమ్మని ఆజ్ఞాపించెను. వారలు కల్లిపోక సత్యాగ్రహముచేసిరి. కాని అరెస్టుచేయబడలేదు.

సెప్టెంబరు ౧౫

ఢిల్లిలో జమీయతుల్ ఉలేమా హింద్ కార్యసంఘసభ్యుడును, అఖిలభారత కాంగ్రెసుపరిషత్తు సభ్యుడునుఅగు మౌలానా హిఫ్జూర్‌రహమాన్‌గారు ఆగస్టులో జామ్మామసీదులో ఆక్షేపణీయమైన ఉపన్యాసముచేసినందుకై ఆరునెలల కఠినకారాగారవాస శిక్ష విధింపబడెను.

[తరువాయి ౭వ పేజీలో]

కేశవస్మారక పాఠశాల శంకుస్థాపనం

ఘనశ్యాంసింగుగారి ఉద్బోధ, ౪౦౦౦ సభ్యులసమావేశం

హైదరాబాదు, అక్టో ౬ ౧౫

౨౦ సెప్టెంబరు శుక్రవారమునాడు సాయంకాలము ౫ గంటలకు హైదరాబాదునగరములోని నారాయణగూడ సారాయిబట్టిమునుక భాగములో వ్యాయమూర్తులైన కీర్తిశేషులైన పండిత కేశవరావుగారి జ్ఞాపకార్థము ఆర్యసమాజమువారిచే స్థాపింపబడిన కేశవస్మారకోన్నత పాఠశాలభవనముయొక్క శంకుస్థాపనము శ్రీ గౌరవనీయులైన ఘనశ్యామ సింగ్జిగుప్తఅంతర్జాతీయ ఆర్యప్రతినిధి సభాధ్యక్షులవారు వ్యహస్తములతో చేసిరి. ఆసందర్భములో సుమారు నాలుగువేలజనులు సభకువచ్చియుండిరి, యువకుల సంఖ్య విశేషముగానుండెను. భవనానికిగాను గొప్పవిశాలస్థలాన్ని ౧౫౦౦౦ రూపాయిలు పెట్టి ఖరీదుచేసినారు. ఆమైదానమంతయు బాగుగానలంకరింపబడియుండెను. సభకు లాలా దేశబంధూగుప్తగారుకూడా హారాత్తుగా వచ్చియుండిరి. గుప్తగారలిరువురును సభారంగములో ప్రవేశింపగనే హారిగౌరవార్థము అందరును నిలుచుకొనిరి. బ్యాండువాద్యములు వాయింపబడెను. ఒక్కప్రక్క శంకుస్థాపనసమయములో వేదమంత్రములుచ్చరించబడుచుండెను. పండిత నరేంద్రజీగారు లాలాదేశబంధూగుప్తగారిని అధ్యక్షునిగా ఎన్నుకొనిరి. దత్తాత్రేయప్రసాదుగారు ప్రతిపాదనను బలపరిచిరి తర్వాత నరేంద్రజీ గారు ఆర్యసత్యాగ్రహమునాటినుండి జరిగిన ప్రయత్నాలనుగురించి వివరించిరి. ఆర్యప్రతినిధిసభవారు అనుగ్రహించి ౨౫౦౦౦ రూపాయిలను విద్యావ్యాపకానికిచ్చినందున ఈపాఠశాల ప్రారంభమైనదని పండితకేశవరావుగారి కుమారులైన వినాయకరావు బ్యారిస్టరుగారు తాము ఈ పాఠశాలకు ౧౫౦౦౦ రూపాయలను గ్రహించినారని చెప్పిరి.

తర్వాత ఘనశ్యామగారు శంకుస్థాపనచేసిరి, ఆతర్వాత వారిట్లుమాట్లాడిరి.

ఈపాఠశాలకును సత్యాగ్రహానికిన్ని సంబంధములేదు. కేవలం కేశవరావుగారి స్మారకమునేర్పడినది. వారేవిధంగా ప్రజలకును ప్రభుత్వానికి అనుకూలమైయుండిరో ఈపాఠశాలలో అట్లే ఉండగలదు. ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలు చాలాఉన్నవి. ఉస్మానియా విద్యాపీఠము మరెన్నిలు వేరిపేరుగాలతోనున్నది అయినా ఇచ్చట విద్యావ్యాపకంచాలాతక్కువ. అందుచేత యేమున్నూ ప్రభుత్వమువారు విద్యావ్యాపకంలో చేసేప్రయత్నంలో పాల్గొనుచున్నారు. పూర్వంపెద్దలు విద్యావినయముపై యిట్లన్నారు.

"విద్యా యొసగును వినయంబు
వినయమునను బడయు పాత్రత"

అందుకేమిబ అసాధారణమైనవి. గర్వముతోనున్న పాండిత్యానికి విలువలేదు. పాత్రతకలిగి అంతయున్నర్థము వినయమంటే వివేకవంతమగు సాత్త్వికతఅని అనుకొనవలెను"

తర్వాత అధ్యక్షులైన లాలాదేశబంధుగుప్తగారు ఇట్లుపన్యసించిరి:—

"ఆర్యసమాజమంటే ఇతరమతస్థులతో పోట్లాడుటకై పెట్టుకొనుటను మనస్పర్థిరాం గావించబడినది. అదితప్పుబుద్ధము. అన్యులంటే యితరులకుస్థలము తొలగింపువారు. ఇతరుల సౌఖ్యానికై ఆత్మత్యాగముచేయును. ప్రతి ఆర్యసమాజీయుడును ఉత్తమదేశభక్తుడు. అనన్యమగు గామిని హిరిన గాంధీమహాత్ముని అను ప్రతిపక్షమవాడీకూడా నిలిచుండకుండా లేకలేదు ఈకాలంలో ప్రతిమతంవారు మాతృభక్తులు ఉద్యోగాలు మాకేకావలెనని ప్రాతినిధ్యం అనేకఇబ్బందులున్నారు. కాని భారతదేశంలో ఏప్రాంతంలో గాని నేటివరకు ఏ వ్యక్తియుకాని యిట్టికోరికలను కోరలేదు ప్రతిప్రాంతములో దేశాభ్యుదయానికి ముందువచ్చినవారు ఆర్యులే. కొందరుకుత్సితుల చదువుచున్న ప్రతిహిందువుకూడా ఆర్యసమాజికుడేనని స్వామి శ్రద్ధానందులుకూడ సెలవిచ్చెను. ఆర్యసమాజవారికి శ్రీమహర్షి దయానంద సరస్వతి భగవత్పాదులవారు ఒకగొప్పసందేశమునిచ్చినారు. దానినిపురస్కరించుకొని తరతరాలుగా ప్రపంచములో ప్రచారముచేయు విధిని అవలంబించుకొన్నారు. ఆర్యసమాజీయులతో సుమారుగారదోషముండిన ఒకనిందితునిని ఆదేశమునిచ్చినవారు ధర్మబద్ధులు కాక్రమమును నిర్వహించుకొనువారు అన్యాయమును చేయరు. అన్యాయమును చేయువారు సహించరు. అన్యాయమెట్టిదేనిన సహించజాలరు. ఆర్యసమాజీయులు నలుదిక్కుల చూచుచుందురు, పరిశుద్ధముగా దాని స్థాపనలోనుందురు. అన్యాయంప్రజలు విరోధించుచున్నారు. వారికిప్రభువులకు కొన్ని ముసల్మానులు క్రైస్తవాది వివిధమతస్థులకును సేవచేయసంసిద్ధులుగానున్నారు. ఇది ఆర్యసమాజముల విశేషత"

పిదప పండితవినాయకరావుగారు అందరికి కృతజ్ఞతాభివందనములర్పించిరి. సభ రా॥ ౭ గంటలకుముగిసెను.

బొంబాయిలో పి. జి. వేకాటేష్, వినోభాపాదంగారు ౧౭వ తేది సాయంకాలము అరెస్టు చేయబడిరి; వారు ఆక్షేపణీయమైన ఉపన్యాసాలు చేసిరట. ఆల్మోరా జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి హరిదత్తు కండపాలుగారును ఆ దేజిల్లాలోని మరియొక కాంగ్రెసువాదియును ౧౭వ తేదినాడు చెరియొక ఆరునెలల కఠిన కారాగారవాసశిక్ష విధించబడిరి. విద్యార్థుల నాయకుడగు శామ్యూయెల్, బిరేజ్ బిశ్వాస్ గారలు కలకత్తాను దాని పరిసరములను వదలిపోవలసినదిగ ఆజ్ఞాపించబడినారు. ఏలూరులో పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు కార్యాలయమందు గుమాస్తాయగు జి. మునిరాజుగారికి బొంబాయిలో కమ్యూనిస్టులనుండి కమ్యూనిస్టు సంబంధమగు పత్రాలు రైల్వేపార్సిళ్లలో వచ్చుచున్నట్లు తెలిసి ఆగుమాస్తాను అరెస్టుచేసినారు. అతనికి శిక్షకూడ విధించబడినది. ఇదేవిధముగా కమ్యూనిస్టుపత్రాలు రైల్వేపార్సిళ్లగా తెప్పించుచున్నారని మరికొందరి విషయమై కూడ ఏలూరు మేజస్ట్రేటుగారు విచారణచేయుచున్నారు. ౧౬వ తేదినాడు రాజమహేంద్రవరములో పి. సూర్యనారాయణరాజుగారికి కఠినకారాగారవాసశిక్ష విధించబడినది.

కలరా టీకా మందు

హైదరాబాదు (దక్కన్) అబాన్ ౧౮

ఇదివరలో కలరామందు టీకాలు తీయుటకు బయటినుండి హైదరాబాదు ప్రభుత్వంవారు తెప్పించుచూవుండిరి. అందుకుగాను యీమూడేండ్లలో ౫ లక్షలకుపైగా ఖర్చయినది. కానియిప్పుడు ధరయెక్కువైంది. మందుకూడాకొన్నిచోట్ల బాగా పనిచేయలేదనివిన్నాము. అందుచేత ఈ మందును ఇకముందు ఈరాష్ట్రంలోనే ఉత్తమపద్ధతిపై సిద్ధం చేయించుచున్నాము—అని ప్రభుత్వముఖ్యులు తెలుపుచున్నారు.

బ్రిటనుపై జర్మను విమానాలు

సెప్టంబరు ౧౭వ తేదిరాత్రి జర్మను వాంబర్లు చిన్నచిన్న జట్లుగాచేరి లండను లో చాలభాగముపై బాంబులువేసెను. ఇండ్లకు, వ్యాపారగృహములకు, ఇతరభవనములకు నష్టముకలిగెను. మూడుఆసుపత్రులు నష్టపడెను. దేశమంతట గ్రామసీమలలో బాంబులుపడెను. కాని వానివలన నష్టముకలుగలేదు. ఇంగ్లండు వాయువ్యభాగమునను, ఆగ్నేయభాగమునను, దక్షిణవేల్సు, దక్షిణ ఇంగ్లండులో నొకపట్టణములో కొంతనష్టము కలిగెను

సెప్టంబరు ౧౫వ తేది రాత్రి దాడిముగిసినట్లు హెచ్చరిక గావింపబడిన ౭౪గంటలకు ౧౭వ తేది ఉదయము ౯౪కు లండనులో మొదటిదాడి హెచ్చరిక గావింపబడెను. ఈ హెచ్చరిక గావింపబడుటకుపూర్వము చాల దళముల జర్మనువిమానములు ఆగ్నేయతీరప్రాంతమునదాటి దేశములోనికి చొచ్చుకొనిపోవ బ్రయత్నించెను కాని బ్రిటిషువిమానములు వాటిని౧౦నిమిషములలో చెదరగొట్టి శత్రువులు తరిమెను. ౯½గంటలకు విమానములు వెళ్ళిపోయినట్లు హెచ్చరిక గావింపబడెను.

విమానముల దాడినిగూర్చిన రెండవ హెచ్చరిక ౯గం.౫౫ని.లకు గావింపబడెను. విమానములువెళ్ళిపోయినవను హెచ్చరిక ౧౦-౩౫ ని. లకు గావింపబడెను. మూడవహెచ్చరిక తిరిగి ౧౧గం. ౧౫ని.లకు నాల్గవ హెచ్చరిక గావింపబడెను. ఈ దాడిలో లండను ప్రాంతమున బాంబులువేయబడెను.

ఉదయము ఇంగ్లండుయొక్క ఆగ్నేయము, ఈశాన్యము, వాయవ్యదిక్కునగూడ శత్రువిమానములువచ్చినట్లు తెలిసెను ౫వ హెచ్చరిక రాత్రి ౯గం.౧౮ని.లకు గావింపబడెను.

౧౭వ తేదిరాత్రి ఫీల్డుమార్షల్ గోరింగు ఫ్రాంసునుండి ఒక జర్మనుబాంబరును స్వయముగా నడుపుకొనుచు లండనుమీదికిపోయెనని "జర్మన్ న్యూస్ ఏజెన్సీవార్త" తెలుపుచున్నది

బకింగ్ హాం రాచనగరుపై దాడి

౧౭వ తేది బకింగ్ హాంరాచనగరుపై మూడవ దాడి ఫలాహారసమయమందు జరిగినప్పుడు రెండు బాంబులుపడెను. ఒకటినగరుపైబడెను, మరియొకటినగరుభూములలోపడెను. రెండును "టైము" బాంబులే. అవిప్రేలలేదు—నిప్పుమాపుయంత్రము అవారును, పోలీసులు మిలిటరీ అప్పటికి వెళ్ళి నగరుసరస్సు అందుననుంచిరి. చిక్కబయలుమీద పడిన బాంబునుగూడ యిట్లుతీసివేసిరి.

సెప్టంబరు ౧౭వ తేది రాత్రిలండను మధ్యభాగములో బాంబులుపడినప్పుడు గొప్ప ప్రేలుడు ప్రమోతలు నగరమునందంతట మార్మ్రోగెను. కొందరికి గాయములుతగిలినట్లు తెలియవచ్చినది. ఒకబాంబరు ఇంగ్లండు వాయవ్యభాగమున బాంబులువేయగా యిండ్లునష్టపడెను.

సెప్టంబరు ౧౭వ తేది ౭½ గంటలతరువాత రాత్రి ౨గం. ౧౫ ని. లకు శత్రువిమానములు వెళ్లిపోయినట్లు హెచ్చరికలు గావింపబడెను. తిరిగి విమానములు వచ్చుచున్నట్లు హెచ్చరిక ౩గం. ౨ ని. లకు గావింపబడెను.

శత్రువిమానములు మిడ్లెండ్సుకుగూడ వెళ్ళెను. అచ్చట ఒకశత్రువిమానము క్రిందకూలెను. విమానములను నడుపువారిలో నొకడు ఖైదు చేయబడెను. ఒకమిడ్లెండ్సు పట్టణమునందు విరివిగా బాంబులువేయబడెను. అలక్ష్యముగా ప్రేలు బాంబొకటి వేయబడుటవలన కొన్నికుటుంబములను వారియిండ్లనుండి యితరప్రదేశములకు పంపవలసివచ్చెను.

సెప్టంబరు ౧౮వ తేది త్రి శత్రువిమానములు తమదాడినంత లండను నగరంమీదనే కేంద్రీకరించెను. అంతకంటెతక్కువ సంఖ్యలుగల విమానములు కొన్ని ఇతర ప్రాంతములపైగూడ వచ్చి బాంబులువేసెను లండనునందు, ఇతరప్రాంతములలోనుగూడ, పరిసరములలోగూడ ఏవిధమగు విచక్షణలేకుండ శత్రువిమానాలు బాంబులువేసి వెళ్లెను

సెంట్రలు లండను, వెస్టుఎండు, నగరపరిసరప్రాంతాలుగూడ, నిన్నరాత్రి శత్రువిమానాల దాడులకు గురిచేయబడెను. గతరాత్రిదాడి ప్రారంభమైన సరువాత ౧౦ గంటలవరకు ముగియలేదు. రాత్రిప్రారంభమైనదాడి నేడు ఉదయము ౫ గంటలవరకు సాగుచునేయుండె, అప్పుడు శత్రువిమానాలు వెళ్లిపోయెను.

౧౮ వ తేది ఉదయం ౬ గం. ౧౫, నిమిషములకు శత్రువిమానాలు లండనుపైకి వచ్చెను. నేడు లండనుపై రెండవదాడి ౭ గం. ౨౫ని. లకు జరిగినది.

దక్షిణకోస్తాగ్రామములో నడిరాత్రి రెండు బాంబులుపడి, ఒకయిల్లు నాశమైపోయెను. కొందరుమరణించిరి.

లండనునగరముపై సెప్టంబరు ౧౭ వ తేదిమూడవవిమానదాడి ఉదయం ౯-౧౫ గంటలకు ప్రారంభమై ౯-౪౫ గంటలకు ఆఖరయ్యెను. నాల్గవవిమానదాడి సాయంత్రం ౫-౩౫గంటలకును ఐదవవిమానదాడి రాత్రి ౭-౯గంటలకును ప్రారంభమయ్యెను.

లండను ఆగ్నేయప్రాంతంలో ఒకపట్టణంమీద ఒకవిమానము బాంబులుకురిపించినప్పుడు ఆపట్టణమునకు కొంతనష్టముకలిగినది. కొందరుమరణించిరి. కొందరికి గాయములుతగిలెను. నడిబజారులో, కొన్ని బాంబులుపడినవి. కొన్నిప్రజల ఇండ్లను నాశనముచేసినవి.

నగరములో ఓడలమరమ్మతు చేయుస్థానముపై శత్రువిమానములు రాత్రిపగలు విరంతరము బాంబులు వేసినప్పుడు లండనురేవు అధికారులిదివరకు చేసియుంచిన రక్షణపుఏర్పాట్లు బాగా పనిచేయుటవల్ల ఒక్కడుమాత్రమే మరణించెను ఓడలమరమ్మతుస్థానములో అపాయము చాలా తక్కువయైనప్పటికిని చుట్టుప్రక్కలనున్న వేలకొలది పేదల ఆవాసములకు బాంబులవల్ల ఎమితముగునష్టముకలిగెను. అరకొరగా కట్టుకొని క్షేపణ చేయుచున్న వారియిండ్లమీదగూడ శత్రువైమానికులు నిర్దాక్షిణ్యముగా బాంబులువర్షింపించిరి.

సెప్టంబరు ౧౭వ తేదిపగలు థేమ్సునదీముఖద్వారముపైన రక్షకహర్రికేను విమానములతో ఘోరమగుయుద్ధము జరిగెను. రెండవమారు ౫౦ శత్రువిమానములు పాల్గొనెను. వాటిని ఆక్కడినుండియే తరిమివేయుటవల్ల లండనుమీద ఒకబాంబైనను పడలేదు. నిన్నరాత్రి ౧౧ గంటలసేపు నిర్విరామము దాడిజరిగెను.

౧౮ వ తేది లండనుపై ఎనిమిదవదాడి జరిగెను.

౧౮ వ తేదీ

లండను ఆగ్నేయభాగములో బుధవారము రాత్రి బాంబులతోనిండియున్న ఒక విమానము నేలకూలి బాంబులు ప్రేలుటవల్ల చాలాకట్టడములు విధ్వంసమైనవి. కూలిన కట్టడముల కుప్పలో చాలామందిప్రజలు కూరుకొని పోయియుండిరి.

ఇట్టివాని నొకనిని రక్షించుటకై సగమువిరిగి మిగతభాగము విరిగి క్రిందపడుటకు సిద్ధముగానున్న ఒక గోడదగ్గర రక్షకదళము రాత్రి అంతయు సకలవిధముల ప్రయత్నములొనరించెను. ఆగోడను పడగొట్టునో, అక్కడనే కట్టడపుశిథిలకుప్పలో ఇరుకుకొనియున్న ఆమనిషి మరణించునగునట్లు అట్లుచేయలేదు. చాలాశ్రమతీసికొని చిట్టచివరకు ఆమనిషిని రాళ్లకుప్పలను తొలగించి బయటపడవేయబోవుచుండగ ఇంతలో సగము విరిగినగోడ పాక్షికముగవిరిగి రక్షకదళమువారినందరిని కప్పివేసెను. కాని రెండవరక్షకదళమువచ్చి వారిని స్వల్పగాయములతో బయటపడవేసి రక్షితులయ్యె మరల ఆపాయమునకు లోనైన ఆమొకటిమనిషిని రక్షించుటకు ప్రయత్నములు కొనసాగించెను.

బ్రిటిషుపార్లమెంటు లార్డులసభ భవనము ఇటీవల జర్మనుల బాంబులకు గురియైనది.

"ఈవినింగు స్టాండర్డు" "డెయిలీహెరాల్డు" పత్రికల భవనములకు కొద్దిగాదెబ్బతగిలెను.

మూడవశత్రువిమానదాడినిగూర్చి ఉదయం ౯ గం. ౩ నిIIలకు లండను నగరమందంతటా హెచ్చరిక గావింపబడెను

లండను ఉత్తరపరిహద్దునయున్న ఒకరోడ్డులో ౫ ఇండ్లునుప్పగాకూలినపుడు లోపల ఇరుకుకొనిపోయినవారిని నేడు కొద్దిగాయలతో బయటకు పడవేయగలిగిరి. ఆయిండ్లలో క్రిందఅంతస్థులలోనున్న యిరువదిమంది చుట్టుతిప్పలు విరిగిపడినను ఎటువంటిఆపాయమునకు లోనుకాలేదు బుధవారమురాత్రి లండనునగరమధ్యభాగమునకు గూడ శత్రువిమానములు వచ్చెను.

వాయవ్య ప్రదేశమున ఒకపట్టణముపైన ఆరేకగంటలసేపు దాడిజరిగినది. యుద్ధము ప్రారంభమయినప్పటినుండి ఈపట్టణము అనేకమార్లు బాంబుల తాకిడికి గురియయ్యెను. పౌరుల ఆవాసములమీద చిచ్చు బాంబులు పడవేయబడినవి. బజారులు పాడుచేయబడినవి విమానధ్వంసక ఫిరంగులు విమానములమీద గురిపెట్టి కాల్చెను.

వెస్టుమినిస్టరు ఆవరణలో ఒక బాంబుపట్టి భూమిమీద నేపడి గండిమొనరించెను. కట్టడములకెట్టి అపాయముకలుగలేదు.

ఆక్స్‌ఫర్డువీధిలో స్త్రీలకు వస్తువులను అమ్ముచున్న బోర్నుహాలింగ్సు వస్త్రములవాన్స్, లూయిస్ అను పెనీలషాపులు ప్రపంచవిఖ్యాతి పొందినవి వీటిమీద ౧౭వ తేదిరాత్రి బాంబుపడెను. అతిప్రసిద్ధమైన లాంబెత్ వాలురూరన్క్యూటుగూడ బాంబులకు గురియయ్యెను.

ఒకకట్టడములోని కొన్నిఆఫీసులకటికీలు ధ్వంసముచేయబడెను. గ్యాసుపైపులు బద్దలయెను. కొరికొక్కడుమాత్రమే స్వల్పముగా గాయములుతగిలెను

౧౭వ తేదిఉదయం థేమ్సుముఖద్వార ప్రదేశములోని పట్టణములో అనేకముగ్రేనేడుబాంబులుపడి అనేకకుటుంబములగృహములను ధ్వంసముచేసి, వారినిస్సహాయులుగావించెను ఆ ప్రదేశములోనేగల ఒకపట్టణముమీదను రాత్రి బాంబులుపడి, విశేషముగు అస్తినష్టము కారణమయ్యెను. లండనుతూర్పుపరిహద్దు దగ్గర కార్మికులఆవాసములు కాలుపగాగూల్చబడి వివాసులు రాత్రమంతయు అనేకములు బాంబులను ఎదుర్కొనవలసి వచ్చినది.

ఒక సుప్రసిద్ధ భవనమునకు నష్టము

లండనులో ఒక సుప్రసిద్ధ భవనముయొక్క కప్పు శత్రువువేసిన బాంబువల్ల నిప్పంటుకొని మండుచున్నపుడు అగ్నిశాలకుసు వ్యాసంగములో ౬౦ మనుగల సోదరసంఘ ఆశ్రయస్థలము కదిలిపోవుచుండగ తలదాచుకొనియున్న వెయ్యిమంది ప్రజలు నిరపాయముగా బయటపడిరి.

లండనులో మరికొన్ని అనబడు భాగమునకు రేలుబాంబులు, అనేకముగు చిచ్చుబాంబులు కుర్సెను చాలా కిటికీలు, ఇళ్లు, పాడైనవి. ఒక ఆసుపత్రికి సంబంధించిన నర్సుల క్వార్టర్లు నాశనమైనవి కూలినకుప్పలలో కప్పివేయబడిన పౌరులను రక్షించుటకు రక్షకదళములు చాలా చురుకుగా పనిచేయుచున్నవి

సెప్టంబరు౧౮వ తేదిఉదయము శత్రువుయొక్క నార్నియర్ బాంబొకటి అదివరకే దెబ్బతినియుండు కోస్తావద్ద ఎగురుచుండిగా బ్రిటిషు విమానములు మెషినుతుపాకి దెబ్బతో కూల్చివేయుటవల్ల సముద్రములోపడి మటుమాయమైనది.

ఒక బాంబుదెబ్బవల్ల కూలిన ప్రజల ఆవాసములవద్ద రాజదంపతులాగి, మృత్యువువాతనుండి చాలా విచిత్రముగా బయటపడిన ప్రజలతో కొంతసేపు సంభాషించిరి బాంబుదెబ్బవల్ల విపరీతముగా పాడైన లండనునగరభాగములను మాటిమాటి తిలకించుచు రాజదంపతులీయొకకువచ్చిరి. చుట్టుప్రక్కలగృహములన్నియు విచ్చలవిడిగా కూలియున్నను బాంబులుపడకుండ ప్రజలు తలదాచుకొను అండర్సను షెల్టరులు రెండు చెక్కుచెదరకుండుటచూచి వాటిసామర్థ్యము అతిముఖ్యమైనదని మెచ్చుకొనిరి. అందులో దాగికొని కొద్దిగాయములతో బయటపడినను అపాయము తప్పించుకొనినవారిక్షేమమును చాలాశ్రద్ధతో అలకించిరి.

సెప్టంబరు ౧౮వ తేదిరాత్రి గావింపబడిన విమానదాడి హెచ్చరిక ...
...గలు ... మాత్రమే ...

మిలిటరీ వైద్యాలయము

బిరారు యువరాజుగారిచే

తెరువబడినది

హైదరాబాదు అబాన్ ౧౫

హైదరాబాదులోని ఆసఫ్‌నగరులో సోమవారమునాడు సాయంకాలము శ్రీ బిరారుయువరాజుగారు మిలిటరీ ఆసుపత్రియొక్క ప్రవేశోత్సవమునుజరిపిరి. రాజకుటుంబమువారును ప్రధానమంత్రిగారును బాబెహుకూమతు సభ్యులును మరి నగరపుపెద్దలును సభకువిచ్చేసియుండిరి. మేజర్ వ్యాఘ్నిగారు యువరాజులుంగారికి స్వాగతపత్రమర్పించుచు పూర్వం ప్రత్యేకయూనిట్లకు ప్రత్యేక చికిత్సాలయాలుండినవనిన్ని గానికంటె ఒకకేంద్రముండుట అవసరమనిన్ని అందుచేత ౧౯౩౭ లో ఒకబాడుగబంగ్లాలో కేంద్రసైనిక వైద్యాలయం స్థాపించబడెననియు అదిచాలా చిన్నదిగానుండెననియు అటుపై ఒకవిచారణసమితి ఏర్పడి నూతనభవనం నిర్మించవలెనని సూచించెననియు ముజఫరుప్రభువుగారు దానినంగీకరించిరనియు తదాధారంపై గండెవాడ్లక్రిందట శంకుస్థాపన శ్రీయువరాజుగారే చేసియుండిరనియు ఇప్పుడుదాని ప్రవేశోత్సవమే జరుగుచున్నదనియు నివేదికలో తెలిపిరి.

తర్వాత శ్రీయువరాజుగారు జవాబిచ్చుచు నిటువలెనిచ్చిరి. సైన్యానికొక కేంద్ర చికిత్సాలయం చాలాఆవసరం ఉండినది, ఇప్పుడిది చాలా ఉపయోగకారిగానుండగలదు, సైన్యముయొక్క క్షేమచింతనుగురించి ముజఫరుప్రభువుగారు సదాచేయుచున్నదని విశదమగుచున్నది ఈ భవనాన్ని సిద్ధంచేయుటకు శ్రద్ధతీసుకొన్నవారందరును ప్రశంసాపాత్రులు. ఈభవనాన్ని తెరుచుటకు నాకుచాలా ఆనందంకలుగుచున్నది

ఆతర్వాత సుమారు ౧౦౦౦ సభ్యులకు విందుజరిగెను

ఈ భవనమునకు ౧ లక్ష ౫౦ వేల రూపాయాల మంజూరీ అయియుండెను. రెండంతస్తులది. ఇందుసుమారు ౧౦౦ రోగులకు మంచాలు అమర్చియున్నారు.

యోగింపబడెను, సెప్టంబరు ౭వ తేదినుండి ఇంత ప్రశాంతదినము తటస్థించియుండలేదు. రాత్రి లండనుగు విశేషభాగములలో ఐదుబాంబులుపడినవి. ఇంగ్లండు పశ్చిమప్రదేశమున ఇదివరకు రాత్రులకన్న గురువారము రాత్రి బాంబులుపడుట చాలతక్కువ! వాయువ్యమూలనుండి లండనునగరమధ్యమును ప్రవేశించుటకు శత్రువిమానములు చాలయత్నించి భగ్నప్రయత్నములయ్యెను.

౧౯వ తేది లండనుమీదగాకుండా ఆవలి ప్రదేశాలమీదగూడా బాంబులుపడ్డవి. సర్రీ కయిడుమీద. లారెన్ కైరుపట్నాలమీద పడ్డవి. యిండ్లు, వ్యాపారప్రదేశాలు నష్టపడ్డవి. చాలామంది చనిపోయినారు. గాయాలు తిన్నారు. ఇంకో బాంబులను హెర్టుఫర్డుషైరు, ఎసెక్సు, కెంటు, బెర్క్‌షైరు, ససెక్సు, మిడ్లెండ్సు మీదగూడా వేశారు. ఇక్కడనష్టంజరిగినా కొద్దిమందే చనిపోయినారు. గాయాలు కొద్దిమందికే తగిలినవి.

౨౦వ తేది నైరుతిభాగంలో శత్రువిమాన విధ్వంసక యంత్రము నుపయోగించుటతో యీ అవయాన ఒక జర్మను బాంబరు కూలినది. అది పెద్దమోతతో నేలమీదబడి బ్రద్దలైనది. అది కొద్దిలోతప్పిపోయి ఒకయింటిమీద బడినదిగాదు లేకుంటే, అప్పుడమీదపడిఉంటే, రోడ్డుమీద పెద్దగోయిపడ్డది. ఆవిమానంలోనుంచి బైటపడ్డ వైమానికునిపట్టుకొనిరి

పెద్ద తుపాకుల పోరాటము

సెప్టంబరు ౧౭వ తేదిసాయంత్రము ఫ్రాన్సు సముద్రతీరమందు జర్మనులు పెట్టిన పెద్దతుపాకుల ప్రయోగముచే ఇంగ్లాండు సముద్రతీరప్రదేశము నొకపట్టణములో దుకాణాలకు దెబ్బతగులుటచేత ... మంది గాయపడిరి.

సెప్టంబరు ... శత్రువి
మానముల ... ...ముల
లో ౫౦౦
...

లండన్ మహానగరపు విస్తృతి, వైభవాలు

రవి అస్తమింపని విశాల బ్రిటిషు సామ్రాజ్యానికి రాజధానీనగరం లండన్ మహానగరం. అంతపెద్దపట్నం ప్రపంచంలో మరి ఒకటిలేదు. అంతటి భాగ్యవంతమైన పట్నంకూడా మరి ఒకటి ప్రపంచంలోలేదు. ప్రపంచంలో అంతటి రేవు పట్నం కూడామరి లేదు. అట్టి పట్నం నేడు హిట్లరుబాంబులకు ప్రధాన లక్ష్యస్థానమైవుంది. పూర్వకాలంలో లండనుకు లిన్ డిన్ అనేనామం వుండేది. లిన్ అనగా చెరువులనీ, డిన్ అనగా కోటఅనీ అర్థము. లిన్ డిన్ అనగా కోటఅనిభావము: అనగా చెరువుదగ్గర కోటఅని రోమనులు బ్రిటన్ను జయించినప్పుడు 'లిన్ డిన్' అనేపేరును లండినియమ్ గా మార్చారు. క్రమంగా ఆ పేరు నోళ్ళయందుబడి నలిగి లండన్ ఐనది.

ఇంగ్లండులో ఒక భాగమైన కెంటురాష్ట్రం రాజైన ఎథల్ బర్టు ౬౦౪ లో లండనులో సెంట్ పాల్సు కెథిడ్రల్ కట్టినప్పటినుండి లండనునగరం గొనుగొనుమలాగున కొంచెకొంచెముగా పెరుగుతూ వచ్చింది. ఆ నగరంయొక్క పెంపు తెలుపడానికి కొన్ని కొన్ని సంగతులు తెలుపుతున్నాము.

లండనునగరంలో ఏటాదికి రెండ్ల మరామ్మతుకే ఇరవై లక్షల పౌనులు ఖర్చింపబడతాయి. లండన్ టవర్ వంతెనల బ్రిడ్జికట్టడానికి పదిహేనులక్షల పౌనులు వెచ్చింపబడ్డాయి. లండను పౌరులు దినానికి ఇరవైనాలుగు కోట్ల గాలన్ల నీటిని ఉపయోగిస్తారు. ఈనీరు థేమ్సు లీ నదులనుండి, కెంటు భూఖండంలోని నూతులనుండి వస్తుంది. ఒక్క థేమ్సునదే పదమూడు కోట్ల గేలన్ల నీటిని సరఫరాచేస్తుంది. ఇక ఆనీటిని నిలవచేసే రిజర్వాయర్లు బ్రహ్మాండమైనవి. అందులో సెంట్ జార్జి రిజర్వాయరు మూడువందల ఏడుకోట్ల ముప్పయిలక్షల గేలనుల నీటిని నిలవచేయగలదు.

లండన్ లో తొంభై లక్షల మంది ప్రజలు నివసిస్తూవుంటారు. వారిలో ప్రతిఒక్కరూ దినానికి ముప్పయిరెండు గేలనుల నీటిని ఉపయోగిస్తూవుంటారు. విస్తృతమైన లండన్ మహానగరం ౧౧౭౭ చతురపుమైళ్ల విస్తీర్ణంకలది. అందులో వ్యాపార కేంద్రమైన ప్రధానభాగం ఒక చదరపుమైలు విస్తీర్ణం మాత్రమేవుంటుంది. రాత్రిపూట అక్కడి జనాభా ౯౦ వేలుమాత్రమే. పగలు అక్కడవ్యాపార సమయాల్లో పదిలక్షల మందికిపైగా నివసిస్తారు. ఇక లండనుపేరుతో నడిచే బ్యాంకు విశ్వరూపం పొల్చిచెప్పడం సులభంకాదు అదిదినానికి ఏభైవేల కర్రెన్సీ నోట్లవంతున ఉత్పత్తిచేస్తుంది. ఇకలండనులోని బులియన్ ఆఫీసులో ఒక త్రాసువుంది. అదినిమిషానికిముప్పయి మూడు బంగారు కాసుల్ని తూచితేలిక వాటిని ఏరిఒక పెడగానూ, సరియైనవాటిని ఒకపెడగానూ వుంచుతుంది. లండనులో బ్యాంక్ ఆఫ్ లండనుగల తావున ఏడు వీధులు కలుస్తాయి. కాగా లండనులోకంతా అదేసమర్ధ —రణమైనది. అసలు లండను ఒకచతురముమైలు విస్తీర్ణం కలదని చెప్పివున్నాంకదా. దానిపరిరక్షణకు పదిహేనువందలమంది పోలీసులు. ఆభాగానికి పదిహేనుమైళ్ల ప్రదేశంఅంతా విస్తృత లండనుమహానగరమే. దానిపరిరక్షణకు ఉద్దిష్టమైన పోలీసుల సంఖ్య పందొమ్మిదివేలు. లండనులో మొదటి రైలు ౧౮౩౬ డిశంబరులో తెరువబడింది, ఈనాడు లండను, ఆంగ్లదేశపురైల్వేకు కేంద్రం. ఒక్క లండనులో ముప్పయి ఏళ్లక్రితమే మోటారు బస్సుల మీద ఏడాదికి ఏభైకోట్లమంది ప్రయాణం చేసేవారు. ఇదికాక లండను మహానగరంలో నూటముప్పయిమైళ్ల ట్రామ్ బాటలుగలవు. ఇక ఎలక్ట్రిక్ రైళ్లమీద లండనులో ఏడాదికి ఇరవైనాలుగు కోట్లమంది ప్రయాణంచేస్తారు. లండనులో జనరల్ పోస్టాఫీసు మందిరపు విస్తీర్ణం రెండుఎకరాలు. అందులో ఆరువేలమంది ఉద్యోగులు, ఏడుఅంతస్థులమందిరం. అందురెండు అంతస్థులు భూగర్భంలో. ఇక లండను మార్కెట్టులను గురించి కొంచెము తెలుసుకుందాము: స్మిత్ ఫీల్డు అనేది లండనులోని మాంసపు మార్కెట్టులలో పెద్దది. ఆమార్కెట్టుకు ప్రత్యేకం ఒక పోస్టు, టెలిగ్రాఫ్ ఆఫీసు వున్నదంటేనే దాని స్వరూపం ఎట్టిదో ఊహించుకోవచ్చు, లండను లోని పశువుల మార్కెట్టుకు దినానికి ముప్పయి వేల జంతువులు వస్తాయి.

(ప్రజామిత్ర)

సేవాగ్రామములో హరిజన వివాహము

గాంధీమహాత్ముడు కన్యాదాత

అర్థజ్ఞానముగల శ్రద్ధావంతుడగు పురోహితుడు

గతవారపు హరిజన్ పత్రికలో ఈక్రిందిసమాచారము మహాదేవదేశాయిగారిచే వ్రాయబడినది.

తనదినకృత్యముల మధ్యను, అంతకుముందే ఏర్పరచుకొనియుండిన ఇతరకార్యముల మధ్యను గాంధిగారు దక్షిణహిందూదేశమునుండి వచ్చిన ఒక హరిజనసేవకుని వివాహము జరిపించుటకు అంగీకరించుట సులభమైనసంగతి కాదు. అయిననువారు తమకు దూరమైనను అందుకు అంగీకరించిపోయిరి. ఎందుకనగా, అవచ్చినవారు హరిజనసేవకుడు వారు ప్రత్యేకముగ సంయుక్తమలబారునుండి ఇంతదూరము వచ్చియుండిరి. శ్రీ వేలాయుధన్ గారిది తిరువాన్కూరు. వారు పట్టభద్రులు (గ్రాజుయేటు). "టాటా పోస్టు గ్రాజుయేట్ స్కూల్ ఆఫ్ సోషియాలజీ" అను విద్యాసంస్థనుండి బిరుదమునుపొందినవారు. వారిని దక్షిణహిందూదేశములో పరిశోధక పండితునిగా నియోజించియుండిరి. శ్రీమతి దాక్షాయణిగా రిది కొచ్చిను. ఆమె బి.ఏ., ఎల్. టి పట్టములుగలది. ఇరువురును హరిజనులలో వేర్వేరు శాఖలలోనివారు. వారల వివాహము ఆచారవిరుద్ధము. తనవివాహమునుయథావిధిగా గాంధిమహాత్మునిచే జరిపించుకొనవలెనని శ్రీ వేలాయుధన్ వారు పట్టుదల గలిగియుండిరి. అందుచేవారు తవతేది (సెప్టెంబరు నెల) కుదియగా యిక్కడికివచ్చి, తమువాంఛను ఎలుకపరచిరి. ఈవివాహమునకు ఎవరిని పౌరోహిత్యమునకుపిలువవలెనాయని గాంధిగారు ఒక నిమిషమునేపు ఏమియు తోచకయుండిరి. కాని వెంటనే వారికి శ్రీ పార్చూరుశాస్త్రిగారికంటె ఎక్కువ విద్యావంతుడగు పురోహితుడెవడును లభించజాలడనియు, కాబట్టి వారు వివాహము చేయించదగుననియు తోచెను. ఆశాస్త్రిగారు కుష్ఠరోగి. వారుకొంతకాలము మాతోకూడనుండిరి. ఇపుడు వారు భగవద్భక్తిలోను, ధ్యానములోను సంస్కృతవిద్యాబోధలోను కాలముగడుపుచున్నారు. ఆశాస్త్రిగారును వెంటనే ఒప్పుకొనిరి. అందువల్లవివాహము ఒక వేదవాడు దయాము వారికుటీర పురోభాగమందే జరుపబడెను. వధూవరులకు హిందీ తెలియనందువల్ల కొంచెము నవ్వువచ్చినను, అనిరాడంబరసంస్కారము గంభీరరమణీయమైయుండెను. అయినను శాస్త్రిగారికి తాను చెప్పిన అన్ని మంత్రముల అర్థమును వివరించుటకు చాలినంతఇంగ్లీషు వచ్చును. కన్యను దానముచేయవలసినదని చెప్పుచు వారు గాంధిగారిని తానుచెప్పినశ్లోకమును చెప్పుకొనిరి. అంతవేగముగాచెప్పకండి. ఒక్కొక్క పదము వంతునచెప్పండి అట్లయిన నేను చెప్పగలుగుదును" అని గాంధిగారుచెప్పిరి. అశ్లోకమునుచదువుచు గాంధిగారు వధూవరుల నిట్లుచ్చరించిరి, "దీనిఅర్థము మీకుబోధపడినదా? ఈవధువును మీకు సేవకొఱకును పతిరక్షణకొఱకును మీకు దానముచేయుచున్నానని వన్నుఅడుగుచున్నారు." పిమ్మట వివాహశపథముయొక్క అర్థముతో వధూవరులకువిశదపరచిరి. సంస్కృతశ్లోకములందు, దేవతలును సూర్యచంద్రాది జ్యోతిష్కులును సాక్షులైయుండగా వధూవరులు శపథముచేసిరి. అంతయుఒక్కగంటలో పూర్తియయ్యెను. తర్వాత శాస్త్రిగారు వధూవరులు సాయంకాలమువరకు పూవదీక్ష ధరించవలెననియు, సాయంకాలమైనతర్వాత గాంధి మహాత్ముడు సప్తర్షులను, ముఖ్యముగా వసిష్ఠుని, వారిభార్యయగు అరుంధతిని చూపినతర్వాత ఆదీక్షను వదలవచ్చుననియు చెప్పిరి.

శాస్త్రిగారు ఈ చిన్నవిషయములలోకూడ చాలశ్రద్ధతోనుండిరి. వివాహమునకుముందు వారు ఉపవాసముండి వధూవరులను ఉపవాసముంచిరి. వివాహానంతరమువారు తమకారాగారమునుండి తేకారం ఇతేగాంజరేలను ఒకఅభంగమును తన్మయులైపాడిరి. ఈఅభంగము ప్రతిమహారాష్ట్రీయునినోట ఆడుచుండును. ఇది రానడేగారికి చాల ప్రియమైనదని గోఖలేగారు చెప్పుచుండెడివారు. (నీవాడను అనిచెప్పువాడు, హీనుడైనను పతితుడైనను అతడుసాధువే. అతనియందు భగవంతుడుండును అని ఆగీతమునకు అర్థము) ఆగీతము ఆసమయమునకు చాలా తగియుండెను.

వధూవరులు ఆనందమయ్యెను. వేలాయుధన్ గారు నాతోనిట్లనిరి: 'నేను మాయింటిలో యీవివాహమును చేసికొనియుంటినేని, ఇక్కడలభించిన పూజ్యశాస్త్రిగారివంటివారు దొరకుటయు కలలోనైనాలేదుకదా, అసలుబ్రాహ్మణుడైనను పౌరోహిత్యమునకు దొరకునా వాడుకాదు. ఈసంస్కారముయొక్క పరమార్థమునాకు నిజముగా తెలిసియుండెడిదేకాదు' ఇకముందున్నదుగాని ఈవివాహము చేయించవలెనని వచ్చినచో మంచిపురోహితునిగా తానుసేవాగ్రామముదాటి పోవలసినపని లేదుకదా యని గాంధిగారు ఆనందపడిరి. "పరచూరిశాస్త్రిగారివంటివారిని నేనెరుగకున్నను చూచినయెడల నాకనిపించుచున్నది. వారు యీ వివాహమును సంపూర్ణమంత్రార్థజ్ఞానముగలిగి, అణుమాత్రమైనను ఆడంబరములేకుండ, అలక్ష్యములేకయు, ఇతరులకు అర్థమగునట్లును చేయించినారు" అని గాంధిగారు నాతోచెప్పినారు"

హైద్రాబాదు బజారు ధరలు

తేది ౧౩-౧౨-౪౯ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లుతూకము.

సరుకున్ని హాలీసే.

వివరము	రూ	అ	పై
కిచిడీ పాంబర్లు	౧౯	౭	౦
సంబర్లు	౨౦	౦	౦
ఢిల్లీభోగాలు	౧౮	౧౨	౦
రాంసాగర్లు	౧౮	౨	౦
నానక్రాం	౨౦	౦	౦
అక్కాడి	౧౮	౮	౦
కోనామణి	౧౩	౧౨	౦
బుడుములు	౧౫	౦	౦
కేసావరి	౧౫	౮	౦
గోధుమలు	౧౩	౭	౦
బన్సి	౧౩	౮	౦
అమ్మాకి	౧౩	౭	౦
పోటియా	౧౩	౦	౦
ఎర్రగోధుమలు	౧౩	౮	౦
జొన్నలు	౯	౭	౦
తెల్లజొన్నలు	౯	౭	౦
పచ్చజొన్నలు	౮	౭	౦
మడికట్టుజొన్నలు	౮	౮	౦
శెనగలు	౧౨	౮	౦
కందులు	౯	౬	౦నుండి
	౧౧	౦ ౦	వరకు
మినుములు	౧౧	౦	౦
అలసలు	౧౨	౬	౦
సజ్జలు	౭	౮	౦
కొర్రలు	౬	౭	౦
పప్పు			
శెనగపప్పు	౧౩	౮	౦
కంది ,,	౧౫	౦	౦
పెసరపప్పు ,,	౧౮	౦	౦
లంక ,,	౧౩	౧౨	౦
మినప ,,	౧౮	౦	౦
పెసర ,,	౧౮	౮	౧
బెల్లము	౧౩	౦	౦
ఉప్పు	౧౨	౨	౦
ఉల్లిగడ్డ	౨	౮	౦
తెల్లచక్కెర	౧౨ నుండి	౨౦	వరకు
దక్కన్ మణుగు (౪౦ సే)			
కావా ,, ,,	౧౭	౦	౦
కొంకాయి ,, ,,	౧౩	౧౭	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
విజాపూరు ,, ,,	౧౩	౧౨	౦
ఎర్రచక్కెర ,, పల్ల	౧౬	౨	౦
వర్రాచక్కెర ,,(౪౦ సే)	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ ,౧౨సే	౩	౧౨	౦
అల్లం ,, ,,	౨	౭	౦
మణుగు ౧౨ సే			
కొబ్బరినూనె	౭	౮	౦
కుసుమనూనె ,,	౩	౭	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుశెనగనూనె ,,	౨	౧౭	౦
పుండినూనె ,,			
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
నెయ్యి దినుసునకు ౪౦ సే			
విదరునెయ్యి ,, ,,	౪౦	౨	౦
తెలంగాణా ,, ,,	౩౯	౦	౦
వనస్పతి డబ్బా ౧కి౧౧	౨	౦	
బంగారు తు ౧కి	౫౦	౭	౦
వెండి ౧౦౦ తు	౬౧	౮	౦
తు ౧కి	౦	౦	౬
సవరన్ ౧కి కల్దారు సా	౨౮	౭	౦
హాలకం			
హాలికి కల్దారు	౧౩	౦	౦
కల్దారుకు హాలీలు	౧౬	౧౭	౦
ఆముదాలు బస్తా	౧౧	౭	౦
వేరుశెనగ	౮	౭	౦
విత్తులు పల్లా౧కి	౮	౭	౦
పప్పు పల్లా౧కి	౧౨	౦	౦

గమనిక:—

౧. ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము. అయినను ఏమైనపొరపాట్లుండిన దానికి పత్రిక వారుబాధ్యులుకాజాలరు.

౨. నగరములో జిల్లాలలో వ్యాపారపు పేటలలోని గొప్పవర్తకులు తమసరుకులను ప్రకటనలు మాపత్రికలో వేసికొనిన వారి వ్యాపారానికి ఎంచి పరిచారముకలుగును.

నిజాం రాష్ట్ర గౌడ యువజనసంఘ ప్రథమ వార్షికోత్సవము

శంకరనారాయణగౌడు, బి.ఏ., ఎల్.ఎల్.బి. గారి

ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము

మహాశయులారా,

ఈ నిజాంరాష్ట్ర గౌడ యువజన సంఘముయొక్క ప్రథమ వార్షికోత్సవమునకు అధ్యక్షులుగానుండ అంగీకరించిన శ్రీ శ్రీ నర్సా గౌడుగారికి ఈసభాపక్షమున స్వాగత మొసంగుచున్నాను. శ్రీవారు మనరాష్ట్రమునందలి విఖ్యాత పురుషులేకాక మనవర్గములో మిక్కిలి సుప్రసిద్ధధర్మాత్ములు. దిచ్పల్లిలోని కుష్టువ్యాధి చికిత్సాలయమును, నిజామాబాదులోని ప్రసవశాలయును, కంఠేశ్వర సారంగపురములలో మందిరములును వీరియొక్క అమోఘ వితరణమునకు నిదర్శనములని చెప్పవచ్చును. ఇంతేకాక వీరు యింకను యెన్నియో సంస్థలను బీదసాదలను పోషించుచున్నారు. వీరు గౌడసంఘమునకు ఒక విద్యార్థి వసతిగృహము బహూకరించి తమజీవితములో శాశ్వతమగు యింకొకధర్మ సౌధమును నిర్మించగలరని మిక్కిలి నమ్ముచున్నాము.

ఈ రాష్ట్రమునందు మనజనసంఖ్య దాదాపు అయిదులక్షలున్నది. అందులో వ్రాయ చదువ నేర్చినవారు నూటికి యిద్దరికంటె ఎక్కువలేరని చెప్పవచ్చును. ఇట్లు మనవిద్యాపరిస్థితి కడుహీనముగా నుండుటయేగాక ఆర్థికస్థితికూడ మిక్కిలి శోచనీయముగా నున్నది. విద్యావిహీనతవలన మనము ఆర్థికముగాను, సాంఘికముగాను అధోగతి పాలగుచున్నాము. పరంపరగా వచ్చుచున్న కులవృత్తినే ఆధారముగా గొనుటవలనను, నిరంతరము మారుచున్న కాలపరిస్థితుల కనుకూలముగా నడువకపోవుటచేతను, ఇతర ఏవర్గమువారికన్న మనమెంతయో వెనుకబడియున్నాము.

వ్రేళ్ళపై లెక్కింపజాలిన యేకొద్దిమందియో విద్యావంతులు మనవర్గములో నున్నప్పటికిన్ని, వారికైనను ప్రభుత్వ ఉద్యోగములలో యేమాత్రము అవకాశము లేకయున్నది. కాబట్టి ఈవిషయము మనమందరము ప్రభుత్వమునకు విన్నవించుకొన వలయును. రాష్ట్రాదాయములో విశేషభాగము అబ్కారి పన్ను రూపముగా మనము చెల్లించుచున్నాము. అందుచేతకనీసము అబ్కారిశాఖలోనైన మనకుతగినంతప్రాతినిధ్యము ఉద్యోగఅవకాశము లభించవలయును.

అబ్కారి గుత్తాలేకాక, భూవసతికలిగి వ్యవసాయము చేయువారు మనలో చాలమందిఉన్నారు. కాని వారికి తమ భూములున్నప్పటికి తమకేఉండునట్లుగా, ఇతరవర్గములవారికివలె విధముగానైతే శాసనపూర్వకమగు హక్కులుగలవో ఆహక్కులులేవు. కాబట్టి మనకుకూడ భూములపైఇటువంటి హక్కులు ఉండవలెనని ప్రభుత్వమును ప్రార్థించుచున్నాము.

మనలో విద్యాభివృద్ధి కావలెననినచో మన పిల్లలకు ఒక వసతి గృహము (బోర్డింగు) నగరములో తప్పక కావలెనని చెప్ప నక్కరలేదు. రాజాబహద్దరు వేంకటరామారెడ్డి అపూర్వకృషిఫలితముగా స్థాపింపబడిన రెడ్డివిద్యార్థి వసతిగృహము ఈ ఇరువది సంవత్సరములలోనే మనరెడ్డిసోదరుల విద్యాభివృద్ధికై యెంతసహాయపడినదో, మనకెల్లరకును తెలిసియేయున్నది. ఇటువంటి మహోపకారమునకు రెడ్డికులమువారే కాక ఆంధ్రులెల్లరును రాజాబహాదురు వారికి కృతజ్ఞులైయున్నారు.

మన సంఘముయొక్క అభివృద్ధికి పైవిధముల పాటుపడుటకు మొట్టమొదట ద్రవ్యము అవసరము. విరాళములు, చందాములాలముగా గౌడజనసంఘమునకు ఒకస్థిరమయిననిధియేర్పచవలయును. ఈ నిధివలనమనలోని యెందరోబీదవిద్యార్థులకుసహాయముచేయవచ్చును.

నిజాంరాష్ట్ర గౌడజనుల సాంఘిక, ఆర్థిక విద్యాభివృద్ధికై సర్వవిధముల పాటుపడుటకు హైద్రాబాదు నగరములో "నిజాం రాష్ట్రగౌడజన మహాసభయొక్క కేంద్రసంఘము" స్థాపింపబడినదని తెల్పుటకు మిక్కిలి సంతోషించుచున్నాను. మీరందరు యిందులో సభ్యులుగా చేరగలరని ప్రార్థించుచున్నాను.

భారతదేశార్థిక పునరుద్ధరణ

నేషనల్ ప్లానింగ్ కమిటీ నిర్వహించిన పనులు

శ్రీ వి. వి. గిరిగారి ఉపన్యాసము

మద్రాసు, సెప్టెంబరు ౧౭

నిన్న సాయంకాలము రాయపేటలో, "సర్వెంట్సు ఆఫ్ ఇండియాసొసైటీ" భవనములో ఆవిషయమునుగూర్చి ఉపన్యాసము చేసిరి.

నేషనల్ ప్లానింగుకమిటీ సభ్యులగు శ్రీ వి. వి. గిరిగారు నేషనల్‌ప్లానింగుకమిటీ ఇంతవరకునిర్వహించిన పనులను వివరించిరి.

నేషనల్ ప్లానింగు కమిటీ ఇటీవలనే ఎర్పడిన ది. ౧౯౩౮ డిసెంబరులో పారిశ్రామిక మంత్రుల సమావేశము బొంబాయిలో జరిగి, తర్వాత ఇది ఏర్పడినది. భారతదేశమునకు అంతటికిని తగినట్టి ఒక ఆర్థిక పునరుద్ధరణప్రణాళికను కనిపెట్టుటకై మంత్రులసమావేశము ఈదేశములో వివిధసంస్థానములతోడ్పాటు కోరెను, సంస్థానములుకూడ ఈకమిటీలలోచేరి, కమిటీ పనులకు సహాయము చేసినవి.

నేషనల్ ప్లానింగు కమిటీ ఒక్కొక్కప్రత్యేకవిధమైనపనికి ఒక్కొక్క సబ్‌కమిటీనిని నియమించినది. మొత్తముమీద ౨౯ సబ్‌కమిటీలు పనిచేసినవి. వాటి నివేదికలను కేంద్రసంఘమునకు అందజేసినవి. అన్ని కమిటీలనుండి నివేదికలు చేరినతరువాత మొత్తముగా ఆనివేదికలనుచేర్చి ఒకపూర్తి నివేదికను నేషనలుప్లానింగుకమిటీ ప్రకటించగలదు.

నేషనల్‌ప్లానింగు కమిటీపని అంతటితోనే పూర్తికాదు. సబ్‌కమిటీలసిఫారసులను అచరణలోపెట్టుటకు ప్రయత్నించుచు ఒకస్థిరమైన ప్లానింగుకమిషనును నెలకొల్పుటకు కమిటీవుద్దేశించినది. ఈకమిషను పరిశ్రమలకంట్రోల్‌బోర్డువంటి స్థిరమైనసంస్థగా ఏర్పడవచ్చును. కమిషన్ నిర్వాహకులుగా ఆర్థిక నిపుణులు, సాంకేతిక ప్రవీణులనుండి ఎల్లప్పుడును సలహాతీసుకొనుచుండు, క్రొత్త పరిశ్రమలను నెలకొల్పుటకు, పరిశ్రమలలో తయారయిన వస్తువులకు మార్కెట్టు అభివృద్ధిచేయుటకును ప్రభుత్వమునకు సలహాయిచ్చుట ముఖ్యమైనపని. ఆ ఆర్థికస్థిరమైనకమిషను వివిధ రాష్ట్రాల సంస్థానాల ప్రభుత్వములప్రతినిధులును, ఇతరపారిశ్రామిక ప్రవీణులునుగలిగి వుండును.

మనదేశము రాజకీయముగా పరాధీనతలో వుండుటచేత ఆర్థికపురోభివృద్ధికి ఆటంకములు గుచున్నది. ఈకారణముచేతనే నేషనలు ప్లానింగుకమిటీ ఎక్కువపని నిర్వహింపజాలకున్నది. భారతదేశము స్వతంత్రదేశముగానేవున్న చో, యంత్రపరిశ్రమలు ఇదివరకు అనేకములుబయలుదేరి అభివృద్ధికొందినవుండెను. ఈవిషయమును నేషనలు ప్లానింగుకమిటీగ్రహించి, స్వతంత్రభారతదేశమునకు తగినఆర్థికపునరుద్ధరణ ప్రణాళికను తయారుచేసినది. ప్రస్తుత పరిస్థితులలోనైనను, కమిటీప్రణాళికను సాధ్యమైనంతవరకు ఆచరణలో పెట్టుటకు ప్రయత్నము చేయగలము.

మనదేశమును పరిశ్రమవంతముగా చేయవలెనని ప్రజలలో అభిలాషను నేషనలుప్లానింగుకమిటీ పుట్టించినది. భారతదేశము తనపరిశ్రమలవిషయములో ఇతరదేశాలమీద ఆధారపడవలసిన అవసరములేకుండ వుండవలెనుకోర్కెను ప్రజల మనస్సులలో పుట్టించుటకు నేషనలుప్లానింగు కమిటీ ముఖ్యకారణము.

మనదేశములో ముఖ్యమైన పెద్దపరిశ్రమలన్నిటిని ఒకజాతీయవిధానము క్రింద నుంచవలెను. పెద్దయంత్ర పరిశ్రమలతోపాటు చిన్న గృహపరిశ్రమలనుకూడ అభివృద్ధిచేయవలెను. ఈరెండువిధములపరిశ్రమలనుమస్పర్ధలేకుండావుండునట్లు నేషనలుప్లానింగుకమిటీఒకవిధానము కనిపెట్టును.

ప్రస్తుతయుద్ధమువల్ల మనదేశములో వర్తకము చాలామట్టుకు నష్టపడినది. ఈపరిస్థితినివిమర్శించుటకు మనఆర్థిక వేత్తలు తగినమార్గములుకనిపెట్టవలెను.

మనదేశములో వివిధ ప్రాంతములలో పారిశ్రామిక ప్రదర్శనశాలలను దేశమునకంతకూ ఒక కేంద్రప్రదర్శనశాలను, నెలకొల్పవలెను.

ఇపీఫకీరు అనుచరుల సమావేశము

పెషావరు సెప్టెంబరు౧౮

ఇపీఫకీరు తనఅనుచరులందరినీ త్వరలోనే సమావేశపరిచి, ఇకముందు తనచర్యనునిశ్చయించుటకు ప్రయత్నించుచున్నట్లు ఇక్కడికి వార్త వచ్చినది. చాల ఆయుధసామగ్రి, మందుగుండు సామగ్రితోకూడిన తనస్థావరము నాశనమైనందుకు చాల విచారపడుచున్నాడట.

ఇప్పుడు అతడు జరపదలచిన సమావేశము గంబాకివద్ద గాని లేక ఇంకొక స్థలమువద్ద గాని, జరగవచ్చును.

జాయి తెగవారిలో కొందరు కోహాట్‌జిల్లాలో గుర్గురీపోలీసు స్టేషను అధికారపు పరిహద్దులో వున్న నాలుగుగ్రామాలకువెళ్లి, గ్రామస్థులనుండి ఇపీఫకీరునిధికి ద్రవ్యసహాయముకోరినట్లును గ్రామస్థులు వారికి ఒక్కపైసఅయినను ఇవ్వకుండ వారిని తరిమివేసినట్లును తెలిసినది.

షేజాకుఅల్లాడ్ వద్ద కొండజాతులనాయకులు కొందరు సమావేశమయినట్లు తెలిసినది, వారిలో రాచ్‌నవాజ్ అంటికేల్, జలాల్, మొదలయిన పేరుపడిన దుష్టనాయకులు చేరియున్నారు. మెహర్ దిల్, టిట్ ముల్లా, గుల్ నవాజ్, మొదలయినవారుకూడా వారితో త్వరలోనే చేరవచ్చును. ఈవార్త బట్టిచూస్తే, ఇపీఫకీరు నాయకత్వం క్రింద దుండగీండ్రసమావేశం షేజాక్ అల్లాడ్ వద్ద జరగవచ్చునని తోచుచున్నది.

సుక్కూరు కొట్లాటలు

౩౦ మంది పోలీసు ఉద్యోగులపైచర్య

కరాచి, సెప్టంబరు ౧౮

సుక్కూరు కొట్లాటల రోజులలో సుక్కూరులో నియమింపబడిన ౩౦ మంది సాయుధులు నిరాయుధులును అయిన పోలీసు ఉద్యోగులపై తమవిధి సరిగా నిర్వర్తించలేదని చర్యగైకొనినారు. వీరిలో కొంతమందిమీద న్యాయస్థానాలలో అభియోగములు పెట్టబడినవి, మరికొంతమందిని ఉద్యోగాలనుంచి తొలగించినారు. ఒక సబ్‌యిన్‌స్పెక్టరుకు ౬ నెలల జైలుశిక్ష విధించినారు.

విచారణసంఘమువారికి సింధుపోలీసు ఇనస్పెక్టరు జనరలు ప్రకటనసంపుడు ఇట్లు తెలియజేసినాడు

"సుక్కూరుజిల్లాలో కొట్లాటలు ప్రారంభముకాగానే, అవి యితరజిల్లాలకు ప్రాకకుండుటకై ఏర్పాట్లుచేయవలెనని వున్నట్లుగా భావించినారు, ఇతరజిల్లాలకుకూడ యీకొట్లాటలు ప్రాకినట్లయిన పరిస్థితి దుస్సాధ్యమగును, అందుచేత వీలైనంత ఎక్కువ పోలీసుసహాయమును సుక్కూరుజిల్లాకు పంపుటకై జిల్లా మేజిస్ట్రేటుతో చర్చించినారు"

మరల సంయుక్త మంత్రివర్గ నిర్మాణయత్నము

బొంబాయిలో ఆలోచన

సమావేశపు ఏర్పాటులు

నాగపూరు సెప్టెంబరు ౧౮

ఇదివరకు భారతదేశములోని ఏడురాష్ట్రాలలో కాంగ్రెసువారు మంత్రివర్గములలోనుండి ప్రభుత్వ పరిపాలనము నిర్వహించినారో, ఆరాష్ట్రాలన్నిటిలోను మరల మంత్రివర్గములను ఏర్పాటుచేయు ఉద్దేశ్యముతో మధ్యరాష్ట్రాల శాసనసభా సభ్యులగు జి. ఎస్. పాగీగారు బొంబాయిలో సెప్టంబర్ ౨౯వతేది నాటికి ఒక ఆలోచనసమావేశము ఏర్పాటుచేసినారు.

ఈసమావేశములో ఈరాష్ట్రములన్నింటిలో ప్రజాసమ్మతమునకై మంత్రివర్గములను ఏర్పాటుచేయుటయో లేనిచో ప్రభుత్వోద్యోగులుకాని సలహాదార్లను (గవర్నరుకు) నియమింపజేయుటయో అనువిషయము ఆలోచింపబడును, ఈసంబంధములో పాగీగారు కాంగ్రెసేతర నాయకులకు చాలామందికి ఆహ్వానములను పంపించినారు. ఇందులో భారతముస్లింలీగు అధ్యక్షులు జిన్నా, అఖిలభారత హిందూమహాసభాధ్యక్షులగు వినాయకదామోదర సావర్కార్, డాక్టరుమూంజే, సర్ కావాస్జి జహాంగీరు సర్ చమన్‌లాల్ సెతల్‌వాడ్, డాక్టర్ అంబేద్కార్, ఎమ్. ఎన్. రాయ్, పండిత గోదావరిమిశ్రా గారలకు ఆహ్వానములున్నవి

మూంజీ-వైస్రాయిగారల సంభాషణ

మహాసభమరతుల నివేదనము

సిమ్లా, సెప్టంబరు ౧౮.

మహాసభ ఉపాధ్యక్షుడు డా॥ బి.
ఎస్. మూంజీగారు నేటిసాయంత్రము వైస్రా
యిని కలిసి మాట్లాడిరి.
సుమారు ఒకగంటసేపు సం
భాషణ జరిగినది. మూంజీగారు హిందూమహాసభ
నేతసావర్కారుగారి ప్ర
తినిధిగా వచ్చుటకు ముఖ్యులని చెప్పి
...
ఈ బొంబాయిలో సె
ప్టెంబరులో సమావేశపరు
పవలసిన కార్యవర్గమునకు
...
జీగారు తెలు
పాదించినపా
ఏమిటో
ప్రకటన
గారు

యుద్ధ ప్రతికూలప్రచారసభలు

పోలీసులు తుపాకులు ప్రయోగించవలసివచ్చుట

పోలీసులపై జనులతిరుగబాటు

కాలికట్టు, సెప్టంబరు ౧౮.

నిన్నసాయంత్రము యిక్కడినుండి ౪౦ మైళ్ళదూరమునందున్న తెలిచ్చేరిలో 'ఆసమ్మతిదినోత్సవసభ' సందర్భమున పోలీసువారు తమకు తిరుగబడిన గుంపుపై తుపాకులు ప్రేల్చుటచేత యిద్దరుచచ్చిరి.

జిల్లా మేజిస్ట్రేటు నిషేధాజ్ఞకు వ్యతిరేకముగా గొప్పబహిరంగసభ మైదానమున జరుపబడెను. సబ్ డివిజనలు మేజిస్ట్రేటు పోలీసుదళము సహాయముతో సభాస్థలమునకు వచ్చియుండి జనులు చెదిరిపోవలెనని ఉత్తరవుచేసెను. అపుడు జనులు పోలీసులపై రాళ్లురువ్వినట్లును అనేకులకు తీవ్రములైన గాయములు కలిగినట్లును చెప్పుచున్నారు. అటుపైన పోలీసులు లాఠీప్రయోగముచేసిరి. కాని ప్రయోజనము లేకపోయెను. ఒకరాయి సబ్ డివిజనలు మేజిస్ట్రేటు ముఖమున తగిలి నెత్తురుకారునట్లయ్యెనట. ప్రజలవైఖరి దౌర్జన్యముగానుండినందున పోలీసులు జనులను హెచ్చరించి తుపాకులు ప్రేల్చవలసివచ్చెనట ... తుపాకిగుండ్లుతగిలి యిద్దరుచనిపోయిరి. పలువురు ... ములుతగిలెను.

... జ్ఞనుల్లంఘించి సభజరిపినందుకు ... సుకమిటీ కార్యదర్శి శ్రీ. ... వుగారితో కలసి ... ముత్తెముమీద ... సాయంకాలము అరెస్టుచేయబడినవారిని తీసుకొనిపోయిన ... ను జనులుకొట్టిరి

కన్ననూరులో లాఠీప్రయోగము

కాలికట్టు, సెప్టంబరు ౧౮.

కన్ననూరు కోటమైదానమందు నిన్నసాయంకాలము పట్టణ కాంగ్రెసుసంఘ యాజమాన్యమున జరుపబడిన గొప్పబహిరంగసభలో పోలీసువారు లాఠీప్రయోగముచేసిరనియు కొందరికి గాయములు తగిలెననియు వార్త వచ్చెను. స్థానిక కాంగ్రెసుసంఘముతో కలిసి యిద్దరు అరెస్టుచేయబడిరి.

సబ్ ఇన్ స్పెక్టరును చంపుట

కాలియాస్సేరికి సమీపమున మొరాజాలో కర్షకుల ప్రత్యేక సమావేశములో అగ్రహావేశులగు జనులు బాలియపటం పోలీసు సబ్ ఇన్ స్పెక్టరు శ్రీయం. కుట్టికృష్ణమీనన్ గారిని రాళ్లతో కొట్టి చంపినట్లు కన్ననూరుకువచ్చిన తంతి వార్త తెలుపుచున్నది. జనులపై పోలీసులు కొన్ని తుపాకిగుండ్లు ప్రేల్చిరనికూడ తెలియుచున్నది.

మట్టనూరు, కొల్చియస్సేరి, తలిపారంబాలందు తీవ్రముగా గాయపరుపబడిన ౯ మంది పోలీసు బంట్రోతులు కన్ననూరు ఆసుపత్రిలో చేర్చబడిరి. గాయపడినవారిలో మట్టనూరు సబ్ ఇన్ స్పెక్టరు శ్రీయం, ఆనందన్ గారుకూడా కలరు. ఒకపోలీసుబంట్రోతు ... యములవల్ల ఆసుపత్రిలో చనిపోయెను.

ఆవు తల్లికంటెయెక్కువ

మహాత్మా గాంధిగారు

ఆంధ్రదేశమునుండి ప్రభాకర్ అనే ఒకహరిజనుడు మగన్వాడీలో రాటపమగ్గపనులు నేర్చుకొన్నాడు. ఆతడు మెట్రిక్యులేషను చదివినాడు. గాంధీగారికి అతడు పాలుత్రాగడని తెలిసింది కారణంఏమిఅని అతన్ని విచారించినాడు అతడిట్లన్నాడు మాకులస్థులు చచ్చినగొడ్లమాంసాన్ని తినుచున్నారు. పూడ్చిపెట్టిన మరిగిన మాంసాన్నికూడ యెండబెట్టి తినుచున్నారు. నా తల్లి కల్లుత్రాగుతుంది. నేనున్నూ మాంసంతిన్నాను. ఆంధ్రజాతీయకళాశాలలోచేరి బుద్ధితెచ్చుకొని చదువుకొన్నతర్వాత దురాచారాలను వదిలితిని. ఇదివరలో పశువులకు చేసినఅపచార ప్రాయశ్చిత్తానికై పాలుత్రాగుటవదలినాను ఆవుతల్లి వంటిది. ఆమెసేవను నేనుచేసుకొందును" దానిపై గాంధిగారిట్లన్నారు.

"ఆవుతల్లికన్న యెక్కువ, మనతల్లిమనకు రెండేండ్లపాటు పాలిచ్చును. తర్వాతమనం పెద్దవారమైనతర్వాత తాను సాకవలెననికోరును. గోమాత గడ్డిగింజలుమాత్రమే అడుగును. మనతల్లికి జబ్బులుకలుగును, గోమాతకు జబ్బులులేవు. ఎల్లప్పుడునూ మనసేవచేయుచు చచ్చేవరకు పాలిచ్చును. చచ్చినతర్వాతకూడా ఉపయోగపడును. మనతల్లిచస్తే ఖర్చులు శ్రాద్ధం, శ్మశాన సంభవ్యులు తగులును. గోమాతచస్తే దానిమాంసం యెముకలు, నరాలు, కొమ్ములు, చర్మం అన్ని పనికివచ్చును. ఇట్లాంటి మనతల్లినికొంచెపరిచి నానుకొనవద్దు. నేను ఎందుకు గోపూజకుడనో ఆ కారణం తెలుపుచున్నాను. నీవుతప్పకుండా పాలుతీసుకో. నీకంత అభిమానముంటే గోసేవచేయుము.

సేవాగ్రామములో ఒకనాడు గాంధీగారిని రైతులు ఏరువాకపున్నానికి మాపశువుల పండుగచూచిపొండయ్యా అనిపిలిచినారు. మాపలాయన కట్టుబట్టుకొని బయలుదేరినాడు. ముచ్చటగా వాటినిపోలుచూచినాడు. చూచినతర్వాత గాంధీగారు వారికుపదేశం చేసినారు.

"పూర్వంలో జనులసంపద ద్రవ్యంకాదు. పశువులేవారిసంపద. మనదేశం వ్యవసాయ దేశం మనకు ఆవులు ఎద్దులు చాలప్రధానం పాశ్చాత్యదేశాలలో ఆవులనుబాగా మేపుతారు కాని వాటిదూడలనుచంపి వాటిమాంసాన్ని భోజనం చేస్తారు. మనదేశంలో మనంఎద్దులులేనిది వ్యవసాయం చేయలేము. సిమ్లావంటి కొండప్రాంతములోను ఎద్దులేక దుర్భలమనులాగుచున్నవి. మీరుపశువులను ప్రేమించేవారైతే మీ చేతులలో ఆ ముల్లుకోలలెందుకు. మీరు సైగచేస్తే యెద్దులుప్రేమతో వినేటట్లు మీరువాటిని మేపవలెను" ఈవిధంగావారికి మంచిఉపదేశంచేసినారు.

గోలకొండగ్రంథాలయము

ధ్రువోపాఖ్యానము

కవి-శ్రీరామకవచం అనంతశాస్త్రిగారు, నారాయణపురం నల్లగొండజిల్లా ప్రుటలుర-౫ ... ఆణాలు.

ఇది హరికథ. గ్రంథము చిన్నదైనా విశేషాధికంగానున్నది. అందుచేత గ్రంథకర్తకేనష్టం. నాలంకారాలధర వ్యాఖ్యానంగానుండును. గ్రాంథికశైలి. పద్యాలు కొన్ని పాటలుకలవు రెండే పెద్దవచనాలున్నవి. ఒక దండకముంది. హరికథచెప్పువారు విశేషంగా వచనంలోచెప్పుదురు ఇందు అదేతక్కువ కవిగారు కవితను సలక్షణంగా వ్రాసినారు.

ఇండోచైనా నుండి సయాంకోరికలు

సయాం (థాయిలాండు) ప్రభుత్వమువారు ఫ్రాన్సునుండి ఫ్రెంచి ఇండోచైనాసరిహద్దులో ప్రదేశమునివ్వవలసినదనియు, లేనిచో ఫ్రాన్సుపై యుద్ధముచేయుటకుండుటకై పోయినజూనులో చేసినఒడంబడికను రద్దుచేసెదమనియు ఒకనోటీసును సెప్టంబరు౧౪తేది ఫ్రాన్సు ప్రభుత్వమునకు అందజేసినారు.

అఖిలభారత తెలుగు మున్నూరు మహాసభ

హైదరాబాదు ప్రతినిధులకు బహిరంగలేఖ

గతజనవరిలో బొంబాయిలో అఖిలభారతీయ తెలుగు మున్నూరువారి మహాసభజరిగి, అందులో హైదరాబాదునుండి కొందరు మున్నూరు కాపు కులసోదరులు పాల్గొనియుండిరి, మహాసభ అనంతరము స్వాగతసంఘమునకు నల్గురు ప్రతినిధులుగా హైదరాబాదునుండి మిట్టా ... గొల్లాల వెంకయ్య, ... సత్తయ్య, యస్. వెంకటస్వామి ... కొనిరి. యెన్నిమిదిమాసములు గడిచినవి. కాని యుక్తకపవిరు యేలాటిపనులుచేసినారో మున్నూరుకాపు కులసోదరులకు తెలియక పోవుటవలన చాల చింతిల్లుచున్నారు. దయచేసి వైనర్ణ్యాలు పత్రికాముఖమున వెల్లడిచేయగలరు.

యం. సత్తయ్య,
సుల్తాన్ బజారు.

గోండుల పై కాల్పులు

ప్రభుత్వ ప్రకటన

ఆసిఫాబాదు జిల్లాలో గోండులపై పోలీసు వారు తుపాకులను కాల్చినందున ౧౨మంది చచ్చిరని తెలుపబడియుండెను. అటుపై ప్రభుత్వము వారీక్రిందివిధముగా ప్రకటించుచున్నారు.

పోలీసుమంత్రియును పోలీసు నాజమును ఆసిఫాబాదుకుపోయి విచారణచేసివచ్చుటచేత తెలిసినదేమనగా ఇంతవరకు ౧౨గురు గోండులు చని పోయినారు.

౫ ఏండ్లక్రిందట ఒక గోండు [illegible]లో నికివచ్చి ఆసిఫాబాదు [illegible]మైళ్ళదూరములో ఒక అడవిలో [illegible]వేసినాడు. అప్పటివాడు దొంగతనంగా వ్యవసాయం సాగించినాడు. [illegible] ౩౦౦ ఎకరాలను స్వాధీనం చేసుకున్నాడు. కొందరు శిష్యులుకూడ జతకూడినారు. అటవీశాఖవారు [illegible] వ్యవసాయాన్ని ఆపవేయ ప్రయత్నించినారు, కాని వాడువినలేదు. [illegible] క్రిందట కొందరు అటవీశాఖవారు వానిని నిరోధించుటకు వెళ్ళగా అందులో ఇద్దరికి దెబ్బలుతగిలెను. ఈమనిషినిపట్టేది కష్టమని మొహతమీమం స్వయంగావెళ్ళి వానినీ మరివానివద్దనుండే ఆరుమందినిపట్టుకొని వానుపట్టుకొన్న ఆయుధాలను క్రింద పెట్టించి జమానతుపై అచ్చటనే [illegible] వేసెను. ఇక్కడికంతాల్పక్షికరంగా పరిష్కారమైందని జిల్లాఅధికారులు నివేదించినారు. విచారణదినంనాడు కోర్టుకు గోండులురాకపోయిరి. అందుపై [illegible] పంపబడెను. దానిని వారిపై ప్రయోగించుట కష్టసాధ్యమయ్యెను. ప్రయోగించుచో జవానులను చంపుదుమన్నారు. ఈగోండు మరిబ్బరిలిని తాను గోండురాజాననినీ తనకు జాగీరులిచ్చి అడవి [illegible] వదలుకోవలెననినీ తాలుక్దారుకు పోలీసుఅధికారికి చిట్టీలు వ్రాసినాడు. తన వారిపై ప్రభావం వేసినాడు. తనకు మంత్రశక్తిక లదన్నాడు తుపాకీగుండ్లుతనపై పారవన్నాడు.

౧౨—౧౨—౪౯ న.

అమార్గంగాపోవుదమానాన్ని చేయువిసరి [illegible] పడగొట్టాను మాడుమన్నాడు. ఇట్టియున్నట్లు చేతనాని అనుయాయివర్గం ౧౦౦౦ మందివరకు పెరిగినదని వదంతి ఇక క్రమశిక్షణకు నీయుగూడదని తాలూక్దారు ౧౦౦ పోలీసులను తుపాకులతో లాఠీలతో తీసుకొనివెళ్ళినాడు. జిల్లాపోలీసు అధికారిని, జిల్లా అటవీశాఖాధికారిని జిల్లాడాక్టరును వెంటబెట్టుకున్నాడు. గాయాలకు చికిత్స చేసే మందుపెట్టెలనుకూడ పట్టించుకున్నారు. [illegible] కాశిద్దరు రెవిన్యూ అధికారులను వెంట [illegible] న్నాడు. గోండులుండే గుట్టవద్ది [illegible] నాడు వెళ్ళి డేరావేసినాడు. ఆగ్రామ పటేలు ద్వారా గోండులకు రాయబారాలంపినారు. కాని గోండులు పటేలును మళ్ళీవస్తే చంపివేస్తాని చెప్పంపినారు. మరునాడు గోండులు నగారాలు మోగించినారు [illegible] నాడు పోలీసువారు ౫౦౦ అడుగులయెత్తు గుట్టను ఘెరావుగా ఎక్కినారు. అప్పుడు ౫౦౦ గోండులు ఆయుధాలతో [illegible]. ౪గంటలకాలం తాలూక్దారు వారికి బుద్ధిరావలెనని చాలా ప్రయత్నించేసినారు కాని లాభములేకపోయింది. వారు ఆయుధాలను విసర్జించమన్నారు. పైగా మీరు వెళ్ళుతారా లేక అందరిని నరికివేస్తుమా అని బెదిరించినారు. తుదకు మాటలకాలంపోయింది. వారు కూతలుపెట్టుచు ౫౦ గజాలు వెనుక కుతగ్గినారు. అనేకగోండులు ఆవేశంతో ఊరుటకు మొగలు పెట్టినారు ఇక ప్రమాద మేలాగి తాలూక్దారు గాలిలో రెండుమారు బొరరించేవారికి కాల్పించినాడు దానివల్ల లాభంలేకపోయినప్పుడు గుడ్లను కాల్పించినాడు గోండునాయకుడు పోలీసువారికి ౧౦ గజాలదూరంలో వచ్చి [illegible] నాడు వాని పక్కనే వానిచుట్టు మొకరు [illegible] చ్చిపడినాడు, మరి [illegible]మంది అప్పుడే చచ్చిపడినారు. ౧౨మందికి గుండుదెబ్బలు తగిలెను. [illegible]

హైద్రాబాదులో రాజద్రోహము

హైదరాబాదు [illegible] అక్టో ౧౨ [illegible] ౧౦ సెప్టెంబరునాడు అరెస్టుచేయబడి యింతవరకుపోలీసు [illegible] లో నేయున్నారు. అతన్ని సోమవారమునాడు నగరఫౌజ్దారి నాజిం కోర్టులో తీసికొనివెళ్ళి విడుదచేసినారు. ప్రభుత్వంవారు హర్కారేను అరెస్టు చెయ్యమన్నందున చేసినామని నీ ప్రభుత్వాను [illegible] ఇంతలోఆసఫియా [illegible] ప్రకారమున్న హైద్రాబాదు సంరక్షక నియమాలలోని సూత్రం ప్రకారమున్ను చాలాను చేయుదుమని పోలీసువారు [illegible] మరికొంతకాలము వారి [illegible]

సర్కారీ ఇండ్లనుండి వెళ్లగొట్టుట

హైదరాబాదు (దక్కన్) అక్టో ౧౧

హైద్రాబాదులోని నగరాలంకార శాఖవారు (అరాయిష్ బల్దా) తాముకట్టించిన ఇండ్లలో అద్దెకుండినవారిని చాలామందిని వెళ్ళగొట్టుచున్నారని కొన్ని పత్రికలలో ఆందోళనలు చేసినారు. యదార్థమేమంటే యీఅద్దెమంది చాలానెలల పర్యంతం అద్దెయివ్వక సర్కారును నష్టపెట్టినారు. జరిదాలకు పత్రికలలోను ప్రకటనలు [illegible] నోటీసులు ప్రకటింపబడి యుయ్యాలడెను. [illegible] వారిని తీసివేయవలసివచ్చినది.

తవారు అడువులలోనికి పారిపోయినారు. [illegible] గోండులు తుపాకులతోనూ [illegible] గాయాలు [illegible] వెంటనే కట్టుకట్టినాడు. మరునాడు తాలూక్దారు [illegible] వారి సిబ్బందియున్ను [illegible] ఆసిఫాబాదుకు గాయాలు [illegible] గోండువారిని తీసుకొనివెళ్ళి [illegible] విచారణలు జరుగుచున్నవి

హిందూప్రజామండలి ప్రధానకార్యదర్శి సంచారము

హిందూప్రజామండలి ప్రధానకార్యదర్శియగు యత్వంతరావు [illegible] గారు గణేశోత్సవ సందర్భమున సంచారమునకై సెప్టెంబరు ౫ ప్రాతఃకాలమున హైద్రాబాదునుండి బయలుదేరి సాయంత్రము ౭ గంటలకు గుల్బర్గా చేరిరి. "సత్యశోధక సమాజమున" అనాడే వారివ్యాఖ్యానము [illegible] నేయికన్న సభకు జనులుండిరి. విషయము "శాంతిస్థాపనకై హిందూసామ్రాజ్యస్థాపన" అనాడే [illegible] సభజరిగెను. విషయము "హిందూసంస్కృతి" పై [illegible] శ్రీగిరిపతిరావుగారి అధ్యక్షత హిందూనాగరిక [illegible] సంఘముతరఫున సత్యాగ్రహసమరమున పాల్గొన్న వీరులకు శ్రీ జోషీగారిద్వారా ప్రశస్తిపత్రము లివ్వబడెను. [illegible] సెప్టెంబరునాడు జోషీగారు హైదరాబాదు చేరిరి. [illegible] వ సెప్టెంబరు "పర్లి" వెళ్లిరి [illegible] కాలమున చేరిరి శ్రీ బ్యారిస్టర్ వినాయకరావుగారితో [illegible] వ్యాయామశాలయందు [illegible] ఉపన్యాసమునకు [illegible] ఉపన్యాసానంతరము [illegible] కార్యకర్తలతో అంతరంగికముగ [illegible] అక్కడినుండి [illegible] గంటలకు పర్లి చేరిరి [illegible] స్వాగతముజరిగెను. [illegible] ప్రజలకు [illegible] బోధించి [illegible] నానాబాదు [illegible] 'యోగేశ్వరనూతన విద్యాలయము' [illegible]. దేశ్పాండే గల్లీలో ఒకసభ [illegible] విషయము 'హిందుత్వమే జాతీయత్వము' [illegible] చేరిరి రాత్రి [illegible] గంటలనుండి ౧౧ [illegible] గంటలవరకు ఎన్నడును ఆంటేటి [illegible] జరిగియుండలేదట [illegible] ఘనమైన స్వాగతమివ్వబడెను. [illegible] సభయందు సంఘటనము పై ఉపన్యసించిరి. ఆరాత్రే వారు "బర్దాపుర" [illegible] బయలుదేరి ప్రొద్దున ౭ గంటలకుచేరిరి. [illegible] ఉపన్యసించిరి ఉపన్యాసము వినుటకు [illegible] నేకులు వచ్చియుండిరి. [illegible] స్థాపించబడెను. [illegible] జిల్లాకాన్ఫరెన్సు చేయదలంచి [illegible] ప్రయత్నించిరి.

సంవత్సరము చందా [illegible]
ప్రతిసంచిక మూలా
సం॥చందా
౫-౮-౦ కల్దారు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only [illegible] Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 | Hyderabad-Dn. | Monday 23 September 1940 | Number 40

ఇటలీయులపై బ్రిటిషువారలనుండి దెబ్బలు

సిద్దీబార్రానివద్ద ఇటలీసేనలు ఆగుట

ఈజిప్టు పశ్చిమపు ఎడారిలో ఇటలీసేనలు ముందుకు నడచుచు సెప్టంబరు ౧౬వ తేదినాడు సిద్దీబార్రాన్ని ఆక్రమించెను. ఇపుడు ఆసేనలు అక్కడనే ఆగియున్నవి. సోలంవద్దను, సిద్దీబార్రానివద్దను తమఅధికారము జారిపోకుండ కట్టుదిట్టములు చేసికొనుచున్నవి ఇటలీసేనలు ముందుకు నడచుచుండ బ్రిటిషువిమానాలనుండి వాటిపై బాంబులు వేయబడుచునే యుండెను. ఇపుడుకొన్ని ఇటాలీయసేనలు బగ్బుష్ వద్ద బ్రిటిషువారి పురోగామిసేనలను సమీపించియున్నవట. మొత్తముమీద ఇటలీసేనలు ౬౦ మైళ్లు ముందుకునడచియున్నవి ఇపుడుకొం[illegible] యనుచున్న దేమనగా బ్రిటిషుసేనలు యిటలీవారిని యింకా ముందుకు రానిచ్చి మళ్లీ వెనకకుపోలేక [illegible] సినవి. శత్రువులనమునవచ్చిన పోరాటంలో పైశత్రు విమానాలను కూల్చినవి. బ్రిటిషువారివిమానం ఒకటినష్టమైనది. సెప్టంబరు ౧౬వ తేది ఇరిట్రియాలో అస్మారాలో నా[illegible] కొత్రయాలను, గూరా, ఉగి అనుపోట్లలో విమానాశ్రయాలపైనను, బగ్[illegible] తూర్పున ఇటలీసేనల మోటారులపైనను, సెంపూసి ప[illegible] మానాశ్రయముపైనను, ౧౫వ తేది బె[illegible] మీదను, సిద్దీబార్రానుమీదను, యిరిట్రియాలో విమానాశ్రయాలమీదను, డోడెకనీస్ దీవుల మీదను, తోబ్రుకు డెర్నా, యల్టిమి, [illegible], చార్జియా, కాపుజో-సోలముల మధ్యప్రదేశము అబిసీనియాలోని లాకెలో, కాసాలా, అస్మారా, డిరెడావాలమీదను బ్రిటిషువిమానములు

ఫ్రాన్సు వ్యవహారాలు

ఫ్రాన్సులో పెటెయినుగారి ప్రభుత్వముపై జర్మనీ, ఇటలీలఒత్తిడిని సహించలేకపోవుచున్నట్లువార్తలు అమెరికా, లండను దిక్కులనుండి వచ్చుచున్నవి ఫ్రాన్సులో జర్మనులాక్రమించిన ప్రదేశంలో తిండిసామగ్రినంతయు జర్మసేనలకు తీసికొనిపోవుచుండుటచే ప్రజలు అల్లాడుచున్నారట. జర్మనులకు ఇంతగాలొంగుటయిష్టముగాక జనరల్ వేగాండుగారు మంత్రిస్థానానికి రాజీనామపెట్టి ఆఫ్రికాకు పోయినట్లును, అక్కడవారు ఫ్రెంచిసేనలను స్వతంత్ర ఫ్రాన్సుకై పోరాటకు పురికొల్పవలచియున్నట్లును లండనునుండివచ్చిన వ్యాఖ్యానము ఫ్రాన్సులోకూడ ఇందుచే డీగాల్ గారిని బలపరచు ఉద్యమమునువ్యాపించుచున్నట్లు ఆవ్యాఖ్యానంలో చెప్పబడినది.

ఫ్రాన్సుయొక్క కాలనీలలో డీగాల్ గారి ఉద్యమముఎక్కువగా వ్యాపించుచున్నది. మొరాకోలో ఫ్రెంచివిమానాలు ఇటలీసైనికులను, జర్మనీసైనికులను ఎదిరించుచున్నవట మొరాకోలో డీగాల్ పక్షమువారికిని పెటెయిన్ పక్షమువారికిని సంఘర్షణలు జరిగినవి. మొరాకో పరిసరములలో స్పెయినువారిఓడలు కాపలాగా పెట్టబడినవి. ఇటలీగ్రీసులసంబంధాలు శాంతపడినట్లు తెలిసినది

శాసనోల్లంఘనముల ఆపుదల

కాంగ్రెసుకార్యవర్గ విజ్ఞప్తి

బొంబాయిలో అఖిలభారతకాంగ్రెసు పరిషత్తు సమావేశమయిన సంయుక్తరాష్ట్రంలో లక్నోలో కాంగ్రెసువాలంటీర్లు తమకవాతును నిషేధించుచు చేయబడిన ఆజ్ఞనుఉల్లంఘించుచు అరెస్టుచేయబడుచుండిరికదా! కాంగ్రెసు కార్యవర్గమువారు గాంధిమహాత్ముడు వైస్రాయిగారితో సంభాషించుటకు తగినవాతావరణము నిచ్చుటకై శాసనోల్లంఘనములను ఆపవలసినదిగ విన్నవించుటచే లక్నో శాసనోల్లంఘన కార్యాలు ఆపివేయబడినవి. పశ్చిమప్రాంతంలో శాసనోల్లంఘనాలచే అల్లరులు జరిగియుండెను. ఆల్లరులలో కాంగ్రెసువారిది ఎంతమట్టుకుతప్పు ప్రభుత్వాధికారులది ఎంతవరకో విచారించుటకై కాంగ్రెసు కార్యవర్గంవారు డాక్టరుసుబ్బారాయన్ గారిని నియోగించినారు. కాంగ్రెసు వారలు అరెస్టుచేయబడుచున్నందుకై ఆక్షేపణగ సభలు, ఊరేగింపులు జరుపుటకు కాంగ్రెసుసంఘాలు గావించకొన్ని సంకల్పముకూడ గాంధి మహాత్మునికోరికపై మార్పింపబడినది

హర్కారేపై చాలాన్

హైదరాబాదు(దక్కన్) అక్టో ౧౯

నాగపూరువారైన నారాయణ హరికిషన్ హర్కారే అనువారిని రాజద్రోహ నేరములో ౧౦సెప్టంబరునాడు పోలీసువారుపట్టుకొనియుండిరి. ఫౌజ్దారీఅవ్వల్ నాజంగారియెదుట అతనిపై చాలాన్ మొన్నశనివారమునాడు చేయబడెను. ఇప్పుడుకేవలముత్రం హైద్రాబాదు సంరక్షణ శాసనముప్రకారంచ లాన్ చేసినారు. జమాఖాఅనువారు సాక్ష్యమిచ్చిరి. [illegible]సెప్టంబరునాడు హర్కారేగారు హష్మత్ గంజిలో బాలవిద్యార్థి [illegible]సంఘమండలిలో ఉపన్యసించిరనియు అచ్చట ౧౦-౧౫మంది సభలో ఉండిరనియు, నిందితుడు ప్రపంచయుద్ధం- హిందూస్థాన రాజకీయపరిస్థితి అనువిషయంపై రాజకీయోపన్యాసం ఇచ్చెననియు ఆయన బ్రిటిషుప్రభుత్వముపై జనులకు అసహ్యంకలిగేటట్లు మరాటీలో చెప్పెననియు సాక్ష్యమిచ్చెను. నిందితునిపక్షాన కాశీనాథరావువైద్యాగారు వాదించిరి. అడ్డసవాళ్ళకు జవాబుగా జమాఖాఇట్లుచెప్పెను- ఉపన్యాసంవ్రాసుకొన్నవాడు జమేదారైన నరసింగరావు అనునతడు-అతడే ప్రభుత్వాజ్ఞచేత ఈకేసులో ప్రాథమికపోలీసు విచారణచేసినాడు- యుద్ధంలో నష్టంకలిగించే ఉపన్యాసం నిందితుడిచ్చినాడు. పెద్దపెద్దవారు కొందరు ఈతని ఉపన్యాసాన్ని మెచ్చుకోలేదు. అందుచేత మధ్యనలేచిపోయినారు- ఉపన్యాసంచేయుచుండగా మండలి కార్యదర్శి అతనికాగితంచీటీపంపెను- దాన్ని సభలో నిందితుడు చదివి,కోపంతో ఉపన్యాసచాలించి వెళ్లిపోయెను.

తర్వాతకోర్టులో నరసింగరావుగారియొక్కయు రాఘవేంద్రరావుగారియొక్కయు సాక్ష్యలు తీసుకోబడెను.

హర్కారేవాదించుట తానట్టిఉపన్యాసం ఇయ్యలేదనిన్నీ పోలీసువారిరిపోర్టు తప్పనియు, తాను నాజీలకు వ్యతిరేకంగా ఉపన్యసించితినని తాను దోషికాననియు చెప్పెను- ఇంకను విచారణ జరుగుచున్నది-

మరాట్వాడా గణపతిఉత్సవంనాటి అల్లరులు

(ప్రత్యేక విలేఖరుడు)

మరాట్వాడాలోని ఉస్మానాబాదు తాలూకా [illegible]లోను గణపతి ఊరేగింపునాటి ఉత్సవం దినములలో హిందూ ముసల్మానుల కొట్లాటలు జరిగినవని తెలియవచ్చుచున్నది

నాందేడులో పోలీసు అధికారులయొక్కయు తాలూక్దారుయొక్కయు దూరదృష్టివల్లను మంచియేర్పాట్లవల్లను అల్లరులుజరుగకుండా అక్కడక్కడనే లోలోననే అణగిపోయెను. నాందేడులో ప్రొద్దున ఒక ఊరేగింపులో ౩౦౦౦ హిందువు పాల్గొనిరనియు, సాయంత్రపు ఊరేగింపులో ౧౦౦౦౦ మంది పాల్గొనిరనియు తెలియుచున్నది

ఇది గత ఆదివారంనాటికి పూర్వవార్త. ౧౫ఆగోస్టునాడు "సందల్" ఊరేగింపుసందర్భములో సిక్కులకును, ముసల్మానులకును కొట్లాట జరిగెననియు సుమారు ౭మంది చనిపోయిరనియు తెలియవచ్చుచున్నది.

హైద్రాబాదునగరంనుండి పోలీసుసిబ్బంది తొందరగా నాందేడుకు పంపబడెననియు అచ్చటిపరిస్థితులు చాలాఉద్రేకపూరితముగా నున్నవనియు తెలియవచ్చుచున్నది.

మధ్యధరా సముద్రపు తూర్పుభాగంలోను, ఈజియన్ సముద్రప్రాంతమందును బ్రిటిషు యుద్ధనావలు ౨౦౦౦ మైళ్లు ప్రయాణముచేయగా ఒక ఇటాలీయనౌక ఎదురుపడెనని 'రాయిటర్' విలేఖరి తెల్పుచు, బ్రిటిషు యుద్ధనౌకలచట అప్రతిహతములుగా తిరుగుచున్నట్లు తెల్పుచున్నారు.

కుదురుగలేక చిక్కిపోయ్యేసమయంలో దెబ్బతీయదలచినారట, ఇదెంతనిజమో తెలియదు, ఇపుడు బ్రిటిషువారి యుద్ధనౌకలనుండి ఇటలీసేనలపై ఫిరంగులు ప్రేల్చబడుచున్నవి- సెప్టంబరు ౧౭వతేదినాడు సోలంరేవుపై యుద్ధనౌకలపై [illegible] నున్న ఇటలీసేనలపైకొన్ని [illegible] ఫిరంగులు[illegible] డెను- ఇదేవిధంగా సిద్దీబార్రాన్నివద్దనుండి ఇటలీయుసైనికులపై కూడ ఫిరంగులు బ్రిటిషు యుద్ధనౌకలనుండి ప్రేల్చబడెను- ఇతరచోట్లలో ఇటలీయుసేనలపైకూడ బ్రిటిషుయుద్ధనౌకలను డి[illegible] బాంబులువేయబడినవి- సెప్టంబరు౧౭వ తేదినాడు బ్రిటిషునౌకాదళమునకు చెందిన విమానాలుకొన్ని బాంబులువేసి ఇటలీయుల ఒక వర్తకపుడవను ముంచివేసిరి- ౧౭వతేది ఇటాలీయులఓడలు రోడుసు అవిమానాలచే సముద్రంలో ముంచివేయబడినవి- మధ్యధరా సముద్రప్రాంతములలో ఇటలీవారి ఓడలకు తోడుగా జర్మనుల [illegible] విమానాలు పనిచేయుచున్నవి-

ఇక మిగిలినవన్నియు విమానాల దాడులు [illegible] సెప్టంబరు ౧౫వతేది బ్రిటిషువిమానాలు అబిసీనియా ఎడారిలోను, పశ్చిమఎడారిలోను ఇటలీసేనలుండు మోటారులపైన [illegible] బాంబులువేసినవి. డోడెకనీస్ దీవులలో ఇటలీవారి [illegible] [illegible] అంతమధ్య ఇటలీవారిసేనల మోటారుల [illegible] మంటల [illegible] అబిసీనియాలో [illegible] యవిమానములున్నవి [illegible]

కాసాలాలో ౧౭ ఇటలీవిమానము [illegible] డినది [illegible] ఇటలీవారిరెండువిమానాలు పనికిరాకుండచేయుబడినవి [illegible] విమానాలు [illegible] [illegible] [illegible]

ఇటలీవారి [illegible] బ్రిటిషువిమానాశ్రయాలపై [illegible] [illegible] [illegible]

[illegible] ఉన్నారు. ఇంతేకాక [illegible] ఉంచబడి, ఇపుడున [illegible] సూయిజ్ లెండు, పోర్టెండు, [illegible] [illegible]

[illegible]

హైదరాబాదు అక్టో ౧౯

[illegible] సెప్టంబర్ నాటివరకు [illegible] [illegible] లక్షల [illegible] [illegible] [illegible] ఆయినవి.

[illegible] ముఖ్యమైనవి [illegible] [illegible] ౧౦౦౦ [illegible] [illegible] ౧౨౧౦౦ [illegible] స్థానం [illegible] ౧౧౧౫౩, పాపన్నపేటసంస్థానం ౩౦౦౦ [illegible] రాజాపేటసంస్థానాలు [illegible] సంస్థానాలు [illegible] ౩౦౦, [illegible] ౨౦౦౦, [illegible] ౧౫౦౦,

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Dn, Editor S. Prathapa Reddy B. A. B. L